మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు



# BHAVA VEENA (భావ వీణ)

**Journal of Literary, Culture & Language Study**

(సాహిత్య, సాంస్కృతిక, భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

**Vol. 17 - Issue No. 4 - Spl. Edition - March 2020 - ISSN No. : 2456-4702**

**EDITORIAL BOARD**

*Chief Editor*
**PITTA SANTHI**
***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,***
**C/o. Dr. Busi Venkataswamy**
Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

**ADVISORY COMMITTEE**

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
   Dept. of Telugu,
   Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
   Dept. of Telugu,
   Sri Padmavathi Mahila University,
   Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
   HOD & Research Guide, Dept. of Telugu
   PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
   Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies
   Universityof Heidelberg, Germany.

**ASSOCIATE EDITORS**

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor,
   Dept. of Telugu & Comparative Literature,
   Sri Krishna Deva Raya University,
   Ananthapuram, Andhra Pradesh.
2. **Dr.V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
   Associate Professor, Dept. of Telugu,
   Madras University,
   CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor, Dept.of Hindi,
   Moulana Azad National Urdu University,
   HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
   Board of Studies Chairman,
   Telangana University, Dichpally,
   Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
   Dept. of Telugu & O.L.,
   Acharya Nagarjuna University,
   Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
   Associate Professor, Dept. of Telugu,
   Kakatiya University, Warangal District.
   Telangana.

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | శప్తభూమి నవల - అనంతపురం ప్రజల నమ్మకాలు | - పప్పుల శైలజ | 4 |
| 2. | అనంతపురం జిల్లా - బంజారా సాహిత్యం - సంస్కృతి | - మూడ్ రాజు | 7 |
| 3. | భూచక్రం నవల : రాయలసీమ నూతన ఆర్థిక జీవన విధానం | - డా॥. వెంకటరామయ్య గంపా | 12 |
| 4. | డా॥ కేశవరెడ్డి నవలల్లో గ్రామీణ సంస్కృతి చిత్రణ | - డా॥. జి. పార్వతి | 16 |
| 5. | రాయలసీమ - బంజారా సంస్కృతి | - ఆవుల అనిత | 23 |
| 6. | రాయలసీమ సాహిత్యంలో గ్రామీణ సంస్కృతి | - యం. అనురాధ లక్ష్మి | 26 |
| 7. | రాయలసీమ ప్రాంత ప్రజల జీనజీవన చిత్రణ | - డా॥. బశెట్టి ఉపేంద్ర | 29 |
| 8. | వివాహ వేడుకలలో జరుపుకునే సంస్కృతి - సంప్రదాయములు | - డా॥. వి. శ్రీదేవి &<br>- డా॥. యం.వెంకటలక్ష్మమ్మ | 32 |
| 9. | ఒక్క వాన చాలు - రైతు, వలస కూలీ బతుకులు | - డా॥. పొన్నంరెడ్డి కుమారి నీరజ | 36 |
| 10. | సుగాలీ పండుగలు - ఆచరణ పద్ధతులు | - మార్తల పవన్ కుమార్ రెడ్డి | 43 |
| 11. | రాయలసీమ కథల్లో బహుజన జీవితం | - కట్టా సుబ్బారావు | 47 |
| 12. | కొత్త దుప్పటి కథాసంపుటిలోని గ్రామీణ వాతావరణం | - డా॥. (శ్రీమతి) ఎం. ప్రఫుల్లా | 49 |
| 13. | వైసివి రెడ్డి కథలు - పరిశీలన | - యస్. గంగాధర రెడ్డి | 52 |
| 14. | రాయలసీమ కథాసాహిత్యం-మనిషి పశువుల సంబంధాలు | - యం. శోభారాణి | 56 |
| 15. | సింగమనేని నారాయణ కథలు-సామాజిక సమస్యల చిత్రణ | - వేలూరు భారతి | 60 |
| 16. | రా.రా. కథలు-మానవ సంబంధాలు | - టి. హజరతయ్య | 63 |
| 17. | 'కడప' కథ - ముఠా కక్షలు | - డా॥. కె. యన్. సుందరేశ్వరరావు | 67 |
| 18. | రాయలసీమ గ్రామీణ సంస్కృతి - విశ్వాసాలు | - డా॥. సి.హిమాచలం | 71 |
| 19. | రాయలసీమ రైతు కావ్యం - వ్యవసాయ జీవితం | - డా॥. జి. రవికుమార్ | 75 |
| 20. | రాయలసీమ కన్నీటి మాట-విద్వాన్ విశ్వం పెన్నేటి పాట | - డా॥. పి. విజయకుమార్ | 79 |
| 21. | రామకృష్ణారెడ్డి కథల్లో మాండలికాల ప్రయోగం | - కొక్కు నరేష్ | 82 |
| 22. | రాయలసీమ కథ - గ్రామీణ శ్రామిక స్త్రీల స్థితి | - తమ్మిశెట్టి వెంకటనారాయణ | 85 |
| 23. | రాచపాళెం కవిత్వం - రైతు - రాజకీయం | - డా॥. సింగర వాణి | 90 |
| 24. | సీమ కథా సాహిత్యంలో రైతు జీవితం | - జి. యమునరాణి | 95 |

# భూచక్రం నవల : రాయలసీమ నూతన ఆర్థిక జీవన విధానం

- డా॥. వెంకటరామయ్య గంపా

ఆదిమ సమాజం నుంచి నేటి వరకు మనిషి జీవితాన్ని ప్రభావితం చేస్తున్నవి ఆర్థిక విషయాలేనని సామాజిక శాస్త్రవేత్తలు చెప్పేమాట. ఆ ఆర్థిక విషయాలు నేటి రాయల సీమ ప్రాంతాన్ని ప్రభావితం చేస్తున్నాయి. దేశంలోని అన్ని ప్రాంతాల్లో జరుగుతున్నట్లే రాయల సీమలోనూ స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) వ్యాపారం జరుగుతూ ఉంది. గత రెండు దశాబ్దాలుగా రాయలసీమలో జరుగు తున్న స్థిరాస్తి వ్యాపారం కొంత ప్రత్యేకతను కలిగివుంది. గత రెండు దశాబ్దాల కాలం నుంచి రాష్ట్రంలోని ముఖ్య నేతలందరూ ఈ రాయలసీమ ప్రాంతం నుంచి ప్రాతి నిధ్యం వహిస్తున్నారు. దీనివలన ఒకదశలో ఒక రాష్ట్ర రాజధానిలో జరిగినంత స్థిరాస్తి వ్యాపారం ఒక సాధారణ ప్రాంతంలో జరిగింది. దీని ఫలితంగా ఆర్థిక అస మానతలు పరాకాష్టకందుకున్నాయి. కొందరు బల వంతులు చేస్తున్న ఒత్తిడితో సాధారణ పౌరులు తమకు అన్నం పెట్టిన నేలను ఒక్కసారిగా తక్కువ ధరకు గత్యం తరం లేని పరిస్థితుల్లో అమ్ముకొంటున్నారు. రైతు జీవితాంతం ఏ ఆధారంలేనివాడుగా మిగిలిపోతున్నాడు. వ్యవసాయం మీద ఆధారపడిన రైతు కూలీలు చివరికి వలస కూలీలుగా మారిపోతున్నారు. చాలీ చాలని కూలితో ఎంతోమంది తనువులు చాలించారు. పచ్చని పొలాలు స్థిరాస్తి వ్యాపారుల చేతుల్లోకి వెళ్లి పంటలకు దూర మవుతున్నాయి. పంట పొలాలు లేకపోవడంతో జీవనానికి అవసరమైన తిండి గింజలు లభించని పరిస్థితి నెలకొనింది. చివరికి సామాన్యులకు అందుబాటులో లేని విధంగా ధరలు పెరిగాయి. చెరువులు, కాలువలు, బావులు పూడ్చివేయడంతో నీటి నిలువ తగ్గిపోయి తాగడానికి నీరు లభించని పరిస్థితి ఏర్పడింది. మరొకవైపు కొందరు ధనవంతులు తక్కువ ధరతో కొన్న భూములను స్థిరాస్తి వ్యాపారంలోకి మార్చి కృత్రిమ ధరలను నిర్ణయించి, లాభాలు సంపాదించి ధనవంతులవుతున్నారు. ఈ ధనాన్ని రాజకీయాల్లో పెట్టుబడిగా పెట్టి రాజకీయనేతలుగా మారిపోయి అక్రమ సంపాదనకు దారులు వేసుకుంటు న్నారు.

మధురాంతకం నరేంద్ర రచించిన భూచక్రం నవల ప్రస్తుత కాలంలో ఉన్న స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) వ్యాపారం గురించి వివరించే నవల. దాదాపు వంద సంవత్సరాల కాలం నుంచి తిరుపతి ప్రాంతంలో భూమిని వినియోగించుకోవడంలో వచ్చిన మార్పులను వివ రిస్తుంది ఈ నవల. "... యిదంతా పూరాగా మీతాతదే వొగప్పుడు... నేను పిల్లోడుగా వుండేటప్పుడు యిదంతా యవసాయం జేస్తావున్నె నేలే! ఆ యెగవన మామిడి తోపు... దానికి దక్షణంగా చెరుకుదోట... పడమరగా వరిమడి... మొత్తం మూడు కీనేరు బాయిలుండేటి వప్పుడు. అయిదారు మోటర్లతో రెండు గంటలు గొట్టినా జానెడు మట్టం నీళ్ళు తగ్గెటిదిగాదు" (నరేంద్ర, మధురాం తకం. భూచక్రం. 14) అని శేషారెడ్డి అమిత్‌తో చెబుతాడు. ఈ మాటలు నాడు తిరుపతిలో ఉన్న వ్యవసాయ భూముల పరిస్థితిని వివరిస్తాయి. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ భూమి అనేది కనిపించని పరిస్థితి నెలకొనింది. దీనవలన కలిగే పరిణామాలు మొత్తం వ్యవస్థపై ప్రభావం చూపు తున్నాయి. రైతు అనేవాడు స్థిరాస్తి వ్యాపారి అవతారం ఎత్తడం అనేది రాయలసీమ లోని అన్ని ప్రాంతాల్లో కనిపిస్తున్నది.

రచయిత ఇది తిరుపతి ప్రాంతంలో జరిగిన ఇతివృత్తంగా చెప్పినప్పటికీ ఇదే పరిస్థితి రాయలసీమలోని ప్రాంతాల్లో మాత్రమే కాకుండా (దేశంలోని) చాలా నగరాల్లో కనిపిస్తుంది. దాసరి అమరేంద్ర మాటల్లో

చెప్పాలంటే 'ఈ రచనలోని వస్తువు విశ్వవ్యాప్తమైనది. ప్రపంచంలోని అన్ని నగరాల్లో కూడా ఇటు వంటి ధోరణులు కనిపిస్తున్నాయి. భూ ఆక్రమణలూ, మాఫియా, దోపిడీ, ప్రజల తిరుగుబాటు వంటి అంశాలు ఏదో ఒక చోట జరుగుతున్నాయి'. నవలలో కనిపించే అంశాలు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని ప్రాంతంలో కూడా కనిపిస్తాయి. రైతుల భూములకు సంబంధించిన వార్తలు ప్రతిరోజు దర్శనమిస్తున్నాయి. కొంత మంది రైతులు తమ భూములు ఇవ్వడానికి నిరాకరిస్తుంటే వారిపైన కొందరు ఒత్తిడి తీసుకొచ్చి భూములను తీసు కుంటున్న వైనం కూడా కనిపిస్తుంది. భూముల కొనుగోలు దారులు దౌర్జన్యాలకు పాల్పడటం కూడా జరుగు తూంది. రాజకీయ నాయకులు, ధన వంతులు ఎక్కువగా దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు నవలలో కనిపిస్తుంది. నవలలో మధ్యవర్తి పాత్ర శేషారెడ్డి అమిత్ రెడ్డికి సెటిల్ మెంట్లు చేసే వ్యక్తి గురించి చెబుతాడు. "అన్నది హైద్రా బాదులో దర్బారయితే, తమ్ముడిది ఈ వూర్లో దర్బారు. పోలీసులూ, పొలిటీషియన్లూ, గవర్మెంటూ-అన్నీ ఆయనెట్ల చెప్తే అట్నే అని తల వూపతాయి. ఆయన దర్బారుకు మనం పోకుండానే వుండాల. పోయినాంక ఆయినేది చెప్తే అదే రూలు. కాదంటే ఆయిన కోర్టులో వేరే పనిష్మెంట్లుంటాయి. అవిట్ని ఆపేదానికి పోలీసుల వల్ల గాదు. కోర్టులూ, లాయర్లు నీకు పలకరు. బతికి బట్టగట్టాలంటే గొమ్మునావచ్చి రిజిస్ట్రేషన్ జెయ్యించు" (పైదే. 147) అని శేషారెడ్డి అమిత్రెడ్డికి సూచి స్తాడు. సెటిల్మెంట్లు చేసే వ్యక్తి ఆస్తి హక్కుదారులకు కేవలం రెండు లక్షల రూపాయల డబ్బు ఇచ్చి దాదాపు కోటి రూపా యలు విలువజేసే ఆస్తిని దౌర్జన్యంతో తీసు కున్నాడు. ఆ అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం అమిత్రెడ్డికి గానీ, కుటుంబ సభ్యులకుగానీ లేదు. శేషారెడ్డి మాటలు విన్న తరువాత కోటి రూపాయల విలువజేసే ఆస్తిని కాపాడుకునే ప్రయత్నం చేయడానికి సంకోచించాడు.

మరికొన్నిచోట్ల పలుకుబడి గలిగిన నాయకులు కనిపించిన విలువైన ఆస్తిని కాజేస్తున్నారు. భూమికి సంబంధించిన విషయాలలో ధనవంతులకు రాజకీయ నాయకులు, రాజకీయ నాయకులకు ధనవంతులు పర స్పరం సహకరించుకుంటున్నారు. వీరికి ప్రభుత్వాధికారుల అండదండలూ ఉన్నాయి. "ఇదంతా నా చిన్నప్పుడు పెద్దచెరువు. వూరు పెరిగినాంక దీంట్లోకి డ్రైనేజి నీళ్ళొచ్చి చేరతావున్నాయి. మునిసిపాటీవాళ్ళు చెత్తంతా యిక్కడ్నే దిమ్మరించేటోళ్లు. దాంతో మెల్లిమెల్లింగా చెరువంతా పూడిపొయ్యింది. అప్పట్లో వూరికి పెద్ద తలకాయిగా వున్నాయిన, ఆయిన పేరుమిందే పత్రాలు బుట్టించి, యిదంతా ప్లాట్లేసి అమ్ముకునేసినాడు. యిప్పుడీ నేల వాల్యూ కోట్లల్లో వుంటుంది."( నరేంద్ర, మధురాంతకం. భూచక్రం. 141) అని బ్రోకరు శేషారెడ్డి అమిత్కు చెబు తాడు. మరికొంత మంది ధనవంతులు వారికి ఉన్న ధన, రాజకీయ అండతో సామాన్య ప్రజానీకాన్ని మనుషులుగా చూడటం లేదనే విషయం తెలుస్తుంది. "ప్లాట్లు కొను క్కున్న మేమంతా కలిసి వొక అసోషియేషను పెట్టుకున్నా మప్పుడే! మేమందరమూ ఒక రోజు ఆ నవాబు దగ్గిరికి కూడా వెళ్లాం. ఆయనయితే మమ్మల్ని మనుషులని గూడా అనుకోలేదు. సిటీకి మధ్యలో నాలుగెకరాల తోటలో వుంది ఆయన పాలెస్.. రాజుల యిండ్లు గూడా అంత దర్జాగావుండవు. ---" (నరేంద్ర, మధురాంతకం. భూచక్రం. 148) అని శేషారెడ్డి అమిత్రెడ్డితో చెప్పి బాధ పడతాడు.

భూములు చేతులు మారడంలో బ్రోకర్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. సాధారణ రైతుకు బ్రోకర్లు ఎన్నో మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారు. నవలలో మధ్యవర్తి/బ్రోకరు పాత్ర చాలా ప్రముఖంగా కనిపిస్తుంది. 1906లో మహంతు యోగదాసు దగ్గర పనిచేసే శిష్యుల దగ్గర నుంచి 2007లో అమిత్రెడ్డి ఇంటి అమ్మకాన్ని చూసే శేషారెడ్డి వరకు చాలామంది మధ్యవర్తులుగా/ బ్రోకర్లుగా కనిపిస్తారు. ఆనాడు మహంతు యోగదాసు

దగ్గర ఉన్న వారు మహంతుకు శిష్యులు/సేవకులుగా ఉన్నారు. మహంతు ఏమి చెప్పినా అది దైవవాక్యంగా భావించి వారి దగ్గర పని చేశారు. మహంతు దగ్గర ఉన్న శిష్యులు వారి మెప్పు కోసం ఒకరి మీద మరొకరు పోటీపడి వారికి సేవ చేశారు. చివరకు మహంతు తప్పు చేసినా కూడా అతనికి వత్తాసు పలికారు. రాజమన్నారెడ్డి దగ్గర పని చేసిన రోసిరెడ్డి కూడా రోసి దగ్గర పని మనిషిలాగానే ఉన్నాడు. రోసిరెడ్డి రాజమన్నార్ రెడ్డి మాటకు అను గుణంగా నడుచు కున్నాడు. కానీ అమిత్ రెడ్డి సమయానికి మధ్యవర్తి/బ్రోకర్ పాత్ర పూర్తిగా మారిపోయింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం వెలుగులోకి వచ్చిన తరువాత బ్రోకర్లు చెప్పినట్లు యజ మానులు వినాల్సిన పరిస్థితి నెలకొనింది.

ఒక విధంగా చెప్పాలంటే ఈ భూముల ధరలు అమాంతంగా పెరగడంలో బ్రోకర్ల పాత్ర కూడా ఉంది. లేని ధరలను నిర్ణయించి అమ్మకందారులను, కొనుగోలు దారులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఒకే స్థలాన్ని/ఇళ్లను పలువురుకి అమ్మడం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో అనుమతులు లేని స్థలాలను ఇతరులకు అమ్మడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. భూమి అమ్మకం లేదా కొనుగోలు గురించి పెద్దగా అవ గాహనలేని వారు బ్రోకర్ల చేతిలో మోసపోతున్నారు. సంవత్సరాల తరబడి కూడబెట్టుకున్న ధనాన్ని బ్రోకర్ల చేతిలో పెట్టి కొన్నవారు నిలువునా మోసపోతున్నారు. "నేను కుప్పం బాదూరు గ్రామీణ బాంకీ మేనజరు నండీ! ఈ బ్రోకరు నన్ను బురదలోకి దించేసినాడు. ఆ వైపు మీ కాలనీ కవతల లాండ్ చీప్‌గా వస్తుందని జెప్పి కొనిపించి నాడు. అయితే యీ కాండంతా లిటిగేషన్లో వుండాదని ఆ పైన తెలిసింది. బిన్నగా యిల్లు గడితే ఆ పైన యెవరూ యేమీ చేసుకోలేరని ఆ లాయరు ఫ్రెండొకడు చెప్పినాడు. ఆ మాట నమ్మికొని గబగబా యింటి పనెత్తుకున్నాను. ఆ పక్కన లెంటింల్ దాంకా కట్టిన యిల్లుండాది జూడండి. అది నాదే! కడతావుండే యిల్లని గూడా జూడకుండా వాళ్ళు బుల్డోజరుతో సదరం జేసిపారేసినారు. యెంత అప్పు? యెంత ఇన్టరెస్టు? యెంత పని? యెంత నష్టం..." అతడి గొంతు విషాదంతో మూగబోయింది." (పైదే. 136) "చుట్టూ కూలిపడుతున్న గోడల పక్కన, రాలిపడుతున్న పైకప్పుల మధ్య, నొక్కులు పడ్డ సత్తు గిన్నెల లాంటి మనుషులు ప్రాణాలంతా వుగ్గ బట్టుకుని గొంతులు చినిగేలా అరుస్తు న్నారు. క్రమంగా వీధుల్లోకి విరిగిన మంచాలూ, పాత గిన్నెలూ, మసిబారిన కుండలూ, మాసిన బట్టల మూటలూ వచ్చి, చచ్చిన జంతువుల కళేబరాల్లా పడిపోసాగాయి. వర్షానికీ, యెండ లకూ మాత్రమే యిల్లని భావిస్తూ జీవితాలనంతా పూరి గుడిసల్లో గడిపేసిన ముసలివాళ్ళూ, స్త్రీలూ, పిల్లలూ, పడిపోతున్న యిండ్ల ముందు నిల్చుని కడుపులు బాదు కుంటూ శోకాలు తీస్తున్నారు. లాఠీలు పట్టుకున్న పోలీసులు కొందరు అక్కడక్కడ నలగని దుస్తులు తొడుక్కున్న అధికారుల పక్క నిలబడి నవ్వుకుంటూ కబుర్లు చెబుతున్నారు." (నరేంద్ర, మధురాంతకం. భూచక్రం. 133-134) ఇలా మోసపోయినవారి సంఖ్య చాలా ఉన్నట్లు భూచక్రం నవలలో కనిపిస్తుంది. చిన్నచిన్న పనులు చేసుకుంటూ బతికే సామాన్య ప్రజల సంఖ్య మోసపోయినవారి జాబితాలో కనిపిస్తుంది. మోసపోయిన వారు మోసం చేసినవారిపై దాడి చేయడానికి ప్రయత్నిస్తు న్నారు. బాధితుల చేతిలో దెబ్బలు తిన్న బ్రోకర్లు 'ఇది ఈ వృత్తిలో చాలా సహజం' అని దులిపేసుకొని మళ్ళీ తమ మోసపూరిత మైన విధానాలను కొనసాగిస్తున్నారు. కోపంతో రెండు దెబ్బలు కొట్టిన బాధితులు మాత్రం తాము చెల్లించిన ధనాన్ని తిరిగి సంపాదించుకోవడానికి నానాతంటాలు పడుతున్నారు. కొందరు బాధితులు ఆర్థిక సమస్యల ఉచ్చులో చిక్కుకుని ఆ సమస్యల నుంచి బయటకు రాలేక తనువులు చాలించిన సంఘటనలు వార్తా పత్రికల్లో కనిపిస్తూనే ఉన్నాయి.

ప్రస్తుత యుగంలో ఈజీమనీ విధానం ఎక్కువగా కనిపిస్తుంది. మనిషి కష్టపడకుండా అతి తక్కువకాలంలో ఎక్కువ డబ్బు సంపాదించడం అనేది ఈజీమనీలో

కనిపించే ప్రధాన అంశం. గతంలో జూదం, అధిక వడ్డీ వ్యాపారం, దోపిడి వంటి విధానాల ద్వారా డబ్బు సులభంగా సంపాదించేవారు. జూదం, అధిక వడ్డీ, దోపిడిలను ప్రజలు చాలా చిన్న చూపు చూసే వారు. కానీ ప్రస్తుతం దోపిడి రూపం మార్చుకుంది. దోపిడినీ దర్జాగా, చట్టబద్ధంగా కొనసాగే విధానాలు సమాజంలో ఉన్నాయి. ప్రస్తుతం దోపిడి ఈజీమనీ రూపంలోకి మారి పోయింది. ప్రతి అంశంలో కూడా ఈజీమనీ కనిపిస్తుంది. బహుళజాతి సంస్థల వస్తువులు అమ్మకంలో కనిపించేది ఈజీమనీ విధానమే. అతి తక్కువ కాలంలో బహుళజాతి సంస్థలు వేలకోట్లు సంపాదిస్తున్నాయి. చివరికి భక్తి వంటి విషయాలలో కూడా ఈజీమనీ కనిపిస్తుంచి. ఇక పచ్చని భూముల గురించి అయితే చెప్పాల్సిన పనిలేదు. పచ్చని పొలాల్లోకి రియల్ ఎస్టేట్ ప్రవేశించింది. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కనిపించేది ఈజీమనీ విధానమే. అతి తక్కువ ధర కలిగిన భూములకు కృత్రిమ ధరలను నిర్ణయించి, రియల్ ఎస్టేట్ రూపంలో చట్టబద్ధంగా వ్యాపారం చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఆస్తి అమ్మకం లేదా కొనుగోలుదారులకు చెప్పే ధరకు, ప్రభుత్వానికి చూపు తున్న ధరకు ఎంతో వ్యత్యాసం ఉంటుంది. నవలలో ఎక్కువగా ఈజీమనీకి సంబంధించిన విషయాలు కనిపిస్తాయి. "అప్పుడు సమత్సరమంతా పండితే యెకరాకు నూరో యిన్నూరో వరుమానం. యెంతగా గిచ్చి గిచ్చి అమ్ముకున్నా అప్పుడు అంకణం రేటు మూడు వడ్లమూట రేటు కంటే జాస్తీగా వచ్చేటిదిగాదు." (పైదే. 15) అని శేషారెడ్డి అమిత్‌కు చెబుతాడు. ప్రస్తుతం వ్యవసాయ భూములు ప్లాట్లుగా మారి, సామాన్య మానవుడు కొనడానికి వీలు లేని విధంగా ధరలు పెంచారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు సులభంగా డబ్బును సంపాదిం చడంలో చాలామంది సఫలీ కృతులయ్యారు. పేద రైతులు వ్యవసాయం మీద కంటే రియల్ ఎస్టేట్ వ్యాపా రమే ఉత్తమమనే భావన ఏర్పడింది. రైతు సంవత్సర మంతా కష్టపడినా కుటుంబ అవసరాలకు సరిపడే ఆదాయం రావటం లేదు. ఉన్న భూములను ఒక్క సారిగా అమ్మడం ద్వారా వచ్చే ఆదాయంతో వ్యాపారం చేసు కుని సంతోషంగా జీవించవచ్చనే అభిప్రాయం రైతుల్లో నెలకొనింది. చాలామంది రైతులు 'రైతు' అని పిలిపించు కోవడం కంటే 'వ్యాపారవేత్త' అని పిలిపించు కోవడానికీ ఇష్ట పడుతున్నారు.

నవలలో కొన్ని సామాజిక వర్గాల ఆధిపత్యం ఎక్కువగా కనిపిస్తుంది. రియల్ ఎస్టేట్ ఫలితంగా భూస్వాము లందరూ రియల్‌ఎస్టేట్ యజమానులుగా అవతారం ఎత్తారు. రైతుల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి వెళ్ళడంతో ఒక్క సారిగా అధిక మొత్తంలో ధనం రైతుల చేతికి వచ్చి ఆ ధనాన్ని వారి రాజకీయ అభివృద్ధి కోసం ఖర్చు పెడుతున్నారు. రాజకీయ నాయకుల అండతో కొందరు ధనవంతులు సామాన్య ప్రజలపై ఆధిపత్యం వహిస్తున్నారు. నవలలోని మూలొంక మస్తాన్‌రెడ్డి, నవాబు, బలరామయ్య వంటి వారు వారికున్న ధన బలంతో రాజకీయంగా పలుకుబడి సంపాదించి సామాన్య జనంపై ఆధిపత్యం వహిస్తున్నారు. ముఖ్యంగా పేదలు వివిధ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలసలు వస్తున్నారు. వీరు నివసించడానికి తక్కువ ధరలో ఇంటి స్థలాల కోసం ప్రయత్నిస్తున్నారు. వీరి బలహీనతను ఆసరా చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ అనుమతులేని స్థలాలను వారికి అమ్ముతున్నారు. వలస ప్రజలు, సామాన్యులు తిరుగుబాటు చేసినప్పుడు వారికున్న పలుకుబడితో ప్రజల తిరుగుబాటును అణచివేస్తున్నారు. పోలీసులు కూడా సహజంగానే ధనవంతుల వైపు మొగ్గు చూపి వారికి సహకరిస్తున్నారు. "ఈ యిండ్లలో వుండే వాళ్ళంతా వచ్చి యిండ్లు సోధీనం జేసేది లేదని యెగరేసి మాట్లాడతావుండారు. వాళ్ళ దుడ్డు వడ్డీతో సహా యిస్తేగానీ తావులోంచీ కదలమని మంకుకు గుచ్చునేసినారు. దుడ్డీకపోతే యీన్నించీ పోనిచ్చేదిలేదని అన్నను బెదర గొట్టదానికి జూసినారు. యీలోపల పోలీసులు వచ్చి

దిగేసినారు' అన్నాడు నాగన్న." (నరేంద్ర, మధురాంతకం. భూచక్రం. 132)

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో స్త్రీల వ్యక్తిగత జీవితంలో చెప్పుకోదగిన ప్రగతి కనిపించడం లేదు. ముఖ్యంగా స్త్రీల సామాజిక పరిస్థితుల్లో ఎటువంటి మార్పు ఉన్నట్లు నవలలో కనిపించదు. భర్త చాటు భార్యగా మిగిలి పోయారు. ఆస్తి స్త్రీల పేరు మీద ఉన్నప్పటికీ సమాజం లోనూ, కుటుంబంలోనూ వారికి ఎటువంటి ప్రాధాన్యత లేనివారుగా మిగిలిపోయారు. ప్రాచీన కాలంలో స్త్రీలు ఏ విధంగా అణిచివేతకు గురి అయ్యారో అదే విధంగా వర్తమాన సమాజంలో కూడా పురు షుల ఆధిపత్య ధోరణి కింద జీవిస్తున్నట్లు నవలలో కని పిస్తుంది. ఆస్తి సంపా దనలో స్త్రీ కష్టపడినప్పటికీ చివరికీ ఆస్తి మొత్తం పురుషుడి ఆధీనంలో ఉంది. చివరికి భర్త మరణాం తరం కూడా ఆస్తిపై భార్యకు ఎటువంటి హక్కులేని వ్యక్తిగా రాజ మన్నార్ రెడ్డి భార్య కనిపిస్తుంది. తండ్రి ఇచ్చిన ఆస్తి మొత్తం కూతురుపేరుపై ఉన్నప్పటికీ వాస్తవంగా ఆస్తిని అనుభవిస్తు న్నది అల్లుడే.

ఈ నవలలో యిలవరసి అనే స్త్రీ చాలా కష్టాలను చవి చూసింది. తన వాళ్లు వదిలేయడంతో సొంతవూరును వదిలేసి వడివేలు రెడ్డితో తిరుపతికి వచ్చింది. అక్కడ మహంతు యోగ దాసు ఆమెను లోబరుచుకున్నట్లు అతని సంభాషణల ద్వారా తెలుస్తుంది. అతని ద్వారా కలిగే బిడ్డకు తండ్రిని చూపించడం కోసం యిలవరసిని వడివేలురెడ్డి వివాహం చేసుకున్నట్లు మహంతు యోగ దాసు శిష్యుల సంభాషణల ద్వారా తెలు స్తుంది. మహంతు యోగదాసు రాజమన్నార్ రెడ్డిని తన కొడుకుగా భావించి వ్యవసాయ భూములను అతని పేరుమీద రాసివ్వడంతో అప్పటి వరకు వ్యవసాయం చేసుకుంటున్న మొదటి ఇద్దరు కొడుకులు భూమి లేనివారుగా మిగిలి పోగా, రాజమన్నార్ రెడ్డి భూస్వామి అవతారం ఎత్తాడు. ముగ్గురు పిల్లలను కష్టపడి పెంచి పెద్ద చేసిన యిలవరసి చివరికి కొడుకైన రాజమన్నార్‌రెడ్డిని ఎదిరించలేక మౌనం వహిస్తుంది. రాజ మన్నార్‌రెడ్డికి పుత్ర సంతానం లేక పోవడంతో ఇద్దరు కుమార్తెలు ఆస్తికి వారసులు అయ్యారు. ఆస్తి కూతుర్ల పేరు మీద ఉన్న ప్పటికీ వచ్చిన ఇద్దరు అల్లుళ్లు కూతుర్లుపైన ఆధిపత్యం వహించడం నవలలో కనిపిస్తుంది. రాజమన్నార్‌రెడ్డి చని పోయిన తరువాత ఆయన భార్య కూడా ఆస్తిపై తనకు ఏమి హక్కు లేనట్లు మౌనంగా ఉండిపోయినట్లు నవల ద్వారా తెలుస్తుంది. రాజమన్నార్ రెడ్డి అల్లుడు విలాసాలకు అలవాటు పడ్డాడు. ఆస్తికి యజమానిగా ఉన్న కూతురు మౌనంగా ఉండిపోయింది. "చదివిందేమో యింజనీరు దాంకా... బుద్దేమో పాడుబుద్ధి..." అని "ఆ సదువెప్పుడో మరిచిపోయి నాడు. యిప్పుడంతా అంకణాలూ, గుర్రాలూ, క్లబ్బులూ, సినిమాలూ..." (నరేంద్ర, మధు రాంతకం. భూచక్రం. 109) అని అమిత్‌రెడ్డి గురించి అతని చేతిలో మోసపోయిన వ్యక్తి చెబుతాడు. రాజ మన్నార్‌రెడ్డి కుమార్తెలు ఇద్దరూ ఉన్నత చదువులు చదివినవారు. కుమార్తెలు పురుషాధిపత్యంలో నలిగి పోయినవారుగా కనిపిస్తారు.

భూస్వాముల ఇళ్లలోని స్త్రీల కంటే రైతు కూలీల పరిస్థితి క్లిష్టంగా మారింది. ఇలవరసి ఒక రైతుకూలిగా తన జీవితాన్ని ప్రారంభించింది. భూమి వ్యవసాయానికి అనుకూలంగా ఉండటం వలన కష్టపడి భర్తతో కలిసి భూమిని సాగుచేసింది. కానీ నేడు వ్యవసాయం చేయ డానికి భూమి కనిపించని పరిస్థితి ఏర్పడింది. రైతు కూలీలకు పనిలేకుండా పోయింది. చివరికి రైతుకూలీలు తినడానికి తిండి లభించని పరిస్థితుల్లోకి నెట్టి వేయ బడ్డారు.

రియల్ ఎస్టేట్ "ఈనాడు ఒక రాక్షసక్రీడ! మోసాలూ, గొడవలూ, కుట్రలూ, కుతంత్రాలూ, దోపిడీలూ, అన్యా యాలూ, హత్యలూ ఈ క్రీడలో భాగం! భూమికి లేని

విలువను సృష్టించి, అమాయకులను ముగ్గులోకి దించి, కృత్రిమ అవసరాన్ని సృష్టించి దోచుకోవడం ఈ రాక్షసక్రీడ పరమార్థం!" అని సింగమనేని నారాయణ భూచక్రం నవల ముందుమాటలో పేర్కొన్నారు. ఈ రియల్ఎస్టేట్ రాక్షస క్రీడ వలన రాయలసీమ ప్రాంతంలో ఆర్థికంగా, సామాజికంగా ఎన్నో మార్పులు వచ్చాయి. ఈ మార్పులను గ్రంథస్థం చేసిన ఆధారపత్రంగా మధురాంతకం నరేంద్ర రచించిన భూచక్రం నవల కనిపిస్తుంది.

**ఉపయోగపడిన పుస్తకం :**

1. నరేంద్ర, మధురాంతకం. 2013. భూచక్రం. అలకానంద ప్రచురణలు. విజయవాడ.



వ్యవస్థాపకులు
**శ్రీ బి.ఎన్.శాస్త్రి**

సంపుటి : 26 సంచిక : 7
మే - 2023
'శోభకృత్' వైశాఖ మాసం
**సంపాదకులు** (EDITOR)
సాగి కమలాకర శర్మ
SAGI KAMALAKARA SHARMA
**సహ సంపాదకులు** (ASSOCIATE EDITOR)
డా. దత్తయ్య అట్టెం
Dr. DATTAIAH ATTEM

Printed and Published by
**B. Anantha Laxmi**

*Type Setting at :*
**Kavyasree Graphics**
Ph: 934 797 1177

Printed at : Sri Sai Process
Ph. 27563075

**విడిప్రతి : 20/-**
**సంవత్సర చందా : 200/-**
**శాశ్వత సభ్యత్వం : 2500/-**
(పది సంవత్సరాలు మాత్రమే)

చెక్కులు, డి.డి.లు **'మూసీ తెలుగు మాసపత్రిక' (MUSI Telugu Monthly Magazine)** పేరుపై మాత్రమే పంపాలి.

వివరాలకు : మేనేజర్, మూసీ మాసపత్రిక,
2-2-1109/బికె - ఎల్ఐజి-10,
బతుకమ్మకుంట, బాగ్ అంబర్‌పేట,
హైదరాబాద్ - 500 013
ఫోన్ : 934 797 1177
email : editormusi@gmail.com

ISSN 2457-0796



# మూసీ

సాహిత్య సాంస్కృతిక చారిత్రక
చదివి దాచుకోదగిన ఏకైక తెలుగు మాసపత్రిక

## ఈ సంచికలో ...

### వ్యాసాలు

ఎరుకల సంయుక్త ధ్వనులు : భాషాశాస్త్ర విశ్లేషణ ... డా. వి.ఎం. సుబ్రహ్మణ్య శర్మ 7
పద్య మనోహరం - 42 ... డా. గన్నమరాజు గిరిజా మనోహర్ బాబు 12
ఎటమటం (బందారం కథలు -18) ... డా. నందిని సిధారెడ్డి 13
**ఆచార్య గుమ్మన్నగారి బాలశ్రీనివాస మూర్తి...**
తెలంగాణ మాగాణంలో అక్షరమూర్తి ... డా. సుభ్యా 17
చిన్న వాక్యాల రచనలో మేటి ... గురిజాల రామశేషయ్య 19
విలక్షణ వక్త ... ఆచార్య కరిమిండ్ల లావణ్య 20
భారతీయీకరణ12 : ఆంగ్లమూలం : బలరాజ్ మధోక్, తెలుగు : కోవెల సంపత్కుమార 21
బాలభాష (గ్రంథాంతరంగం-24) ... ఘట్టమరాజు 25
తెలుగు భావ కవితా సౌందర్యం ... ఆచార్య ఎం. రామనాథం నాయుడు 29
మాతృశతకం - వస్తు వైశిష్ట్యం ... డా. జొన్నలగడ్డ భారతి 35
సావిత్రి : శ్రీ అరవిందుల వారి ఆధునిక మహాకావ్యం ... వేలూరి కృష్ణమూర్తి 39
ప్రపంచ సాహిత్యంగా తెలుగు : అంతర్జాలం పాత్ర ... డా. వెంకటరామయ్య గంపా 43
కథాసాహితి కథల సంకలనాలు : ఆదివాసుల అస్తిత్వ చిత్రణ ... లెంక సత్యనారాయణ 49
నీలగిరుల యాత్ర ... ప్రవీణ్ కుమార్ బోళ్ళ 53

### కవితలు

శ్రీ లలితా నటేశ్వరా! ... డా. వి. శరత్ బాబు - 5; తుకారాం అభంగం ... డా. మంత్రి శ్రీనివాస్ -6; అక్షరాయుధుడు - మా బాలుడు ... ఆచార్య వి. నిత్యానందరావు - 16; విజయ సౌధం - వనపట్ల సుబ్బయ్య ... 48; నేతల కాలం ... డా. కందుల శ్రీను - 52; అసలు ముఖం ... తండ హరీష్ గౌడ్ - 56; కార్మిక వీరుడా ... ఓ శ్రామిక ధీరుడా ... డా. నీలిమా కృష్ణమూర్తి - 62;

### సమీక్షలు

తాళ్ళపాక సంకీర్తనలు ... శివప్రియ 57
బంజారా జీవితాల ప్రతీక - ఝోళి ... ఆచార్య కె. లావణ్య 59
స్వీకృతి ... 61

**ఈ పత్రికలోని వ్యాసాలు, కథలు, కవితలు, అభిప్రాయాలు ఆ యా రచయితల సొంతమే కాని పత్రికకు ఆ అభిప్రాయాలతో ఎటువంటి సంబంధం లేదు.**

*Printed, Published and Owned by* : **B. Anantha Laxmi,** 3-4-245/1, Lingampally, Kachiguda, Hyderbad - 500 027. Telangana.
*Office :* 2-2-1109/BK-LIG 10, Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13.
*Printed at* Sri Sai Process, 3-4-612/1, Narayanguda, Hyderabad - 500 029. Telangana.
*Editor :* **Dr. Sagi Kamalakara Sharma. RNI No. 37723/80**

ISSN 2457-0796
UGC Care List Approved Journal
మూసీ మాసపత్రిక సంపుటి -26 : సంచిక - 7  హైదరాబాద్ మే : 2023

# ప్రపంచ సాహిత్యంగా తెలుగు : అంతర్జాలం పాత్ర

**డా. వెంకట రామయ్య గంపా,** ఆచార్యులు, ఢిల్లీ విశ్వవిద్యాలయం. ఫోన్ : 995 860 7789

**(ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశం ఆంగ్లంలో ఉన్న ప్రపంచ సాహిత్యం అనే అంశాన్ని తెలుగు పాఠకులకు పరిచయం చేయడం, ప్రపంచ సాహిత్య లక్షణాలు తెలుగుకు ఎంతవరకు అన్వయం అవుతాయి అని పరిశీలించడం, తెలుగు సాహిత్యం ప్రపంచ సాహిత్యంగా పరిగణించడానికి అంతర్జాల సాహిత్యం ఏ విధంగా దోహదపడుతుందో వివరించడం. ఆంగ్లంలో డేవిడ్ డామ్రోష్ సంపాదకత్వం వహించిన వరల్డ్ లిటరేచర్ ఇన్ థియరీ అనే పుస్తకం లోని సమాచారాన్ని ఆధారం చేసుకుని వ్యాసాన్ని రచించడం జరిగింది.)**

విశ్వవిద్యాలయ స్థాయి బోధనలో కొన్నిచోట్ల సాహిత్యాన్ని మేజర్ మరియు మైనర్ అనే పద్ధతుల్లో అధ్యయనం చేయడం జరుగుతూ ఉంది. మేజర్ అంటే ఎక్కువ ప్రాచుర్యం పొందిన భాషా సాహిత్యాలు, మైనర్ అంటే స్థానికంగా ఉన్న భాషా సాహిత్యాల అధ్యయనం అనే ఆలోచనతో విద్యార్థులు సాహిత్యపరమైన అంశాలను ఎంచుకుంటారు. చాలా విశ్వవిద్యాలయాలు అధిక సంఖ్యలో విద్యార్థులు మేజర్ అని భావించే ఆంగ్ల సాహిత్య అధ్యయనం వైపు మొగ్గు చూపడం, తక్కువ సంఖ్యలో ప్రాంతీయ భాషా సాహిత్యాలను ఎంపిక చేసుకోవడం సహజంగా జరుగుతూ ఉంది. అలాకాకుండా ప్రత్యేకంగా భారతీయ భాషల్లో ఒక అంశాన్ని మేజర్‌గా ఎంచుకోవాలని అనుకున్నప్పుడు విద్యార్థులు ఎక్కువ శాతం హిందీని లేదా సంస్కృతాన్ని ఎంపిక చేసుకుంటున్నారు. మైనర్ అంశంగా భారతదేశంలోని ప్రాంతీయ భాషల సాహిత్యాన్ని అధ్యయనం చేస్తున్నారు.

ఇక్కడ బోధనలో జరుగుతున్న అంశాలను గమనించినట్లయితే అంతర్జాతీయంగా ఆంగ్ల సాహిత్య అధ్యయనానికి ఎక్కువ విద్యార్థులు ప్రాధాన్యతనిస్తే భారతదేశంలోకి వచ్చిన తర్వాత హిందీ భాషా సాహిత్యాల అధ్యయనానికి అధిక సంఖ్యలో విద్యార్థులు లభించడం, తక్కువ సంఖ్యలో ప్రాంతీయ భాషల అధ్యయనం జరుగుతూ ఉండడం గమనించాల్సినటువంటి అంశం.

కానీ 1990 తర్వాత భాషా సాహిత్యాల అధ్యయనంలో చాలా మార్పు వచ్చింది. మేజర్, మైనర్ అనే అంశాల ఎంపికల అధ్యయనాల విషయంలోనూ చాలా మార్పు కనిపిస్తుంది. ముఖ్యంగా అమెరికా, యూరోప్ దేశాలలో మైనర్ అంశంగా ఇతర దేశాలకు సంబంధించినటువంటి సాహిత్యాన్ని ప్రపంచ సాహిత్యంలో భాగంగా అధ్యయనం చేస్తూ ఉన్నారు. ఆంగ్ల భాషా సాహిత్యాలలో ఇప్పటికే విస్తృతంగా పరిశోధన జరిగింది. పరిశోధకులు, విద్యార్థులు నూతన అంశాలను ఎంపిక కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో



భాగంగా అప్పటివరకు మైనర్ అంశాలుగా భావించిన ఇతర దేశాల సాహిత్యాలు అనువాదాల రూపంలో కనిపిస్తూ ఉండడంతో పరిశోధన చేయడానికి విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు. తులనాత్మక అధ్యయన శాఖలలో ప్రపంచ సాహిత్య బోధన అనేటువంటిది ముఖ్యమైన అంశం. ప్రపంచ సాహిత్యం అనే భావన 19వ శతాబ్దంలోనే ప్రారంభమైంది. కానీ విశ్వవిద్యాలయాలలో విస్తృతంగా వ్యాప్తిలోకి రావడం మాత్రం 1990ల తర్వాత మాత్రమే. అందుకు ముఖ్య కారణం ప్రపంచీకరణ. పారిశ్రామికీకరణ తర్వాత వ్యవస్థలో పలు మార్పులు రావడానికి కొంత సమయం పట్టింది. ప్రపంచీకరణ తర్వాత వ్యవస్థలో ఎవరు ఊహించని స్థాయిలో అత్యంత వేగంగా మార్పులు సంభవించాయి. ఈ మార్పులు సాహిత్యంలోనూ చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానం తెలుగు భాషా సాహిత్యాలు విశ్వవ్యాప్తంగా ఉన్న సాహిత్య అభిమానులను ఏకం చేశాయి. ప్రపంచంలోని అన్ని మూలల నుంచి సాహిత్య అభిమానులు ఒకచోట చేరడానికి సాంకేతిక పరిజ్ఞానం ఎంతో దోహదపడింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సామాన్యులకు సైతం అందుబాటులోకి వచ్చింది. ఈ సాంకేతిక కారణం వలన పుస్తకం ముద్రణ రూపంతో పాటు ముద్రణేతర రూపంలోనూ లభిస్తూ ఉంది. ఈ సదుపాయం వలన రచయితలకు తమ రచనలను పాఠకులకు చేరజేసే సౌలభ్యం సులభం అయింది. ముద్రణా ఖర్చులు భరించలేని వారు సాంకేతిక పరిజ్ఞానంతో రచనలను సాఫ్ట్ కాపీ రూపంలో పాఠకులకు చేరవేస్తున్నారు. పాఠకులు కూడా క్రమంగా

సాఫ్ట్ కాపీని చదవడానికి అలవాటు పడ్డారు. ముఖ్యంగా కరోనా సమయం తర్వాత సాధారణ పాఠకులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పుస్తకాలను చదవడం అలవాటు చేసుకున్నారు. గతంలో శతాబ్దాల కాలం వరకు కొన్ని తెలుగు రచనలు మాత్రమే చలామణిలో ఉన్నాయి. అతి తక్కువమంది పాఠకులు మాత్రమే ఉన్నారు. సాహిత్య రచనల సంఖ్య క్రమంగా పదుల సంఖ్యలో పెరగడానికి కొన్ని శతాబ్దాల కాలం పట్టింది. పాఠకుల సంఖ్య కూడా చాలా కొద్దిమందికే పరిమితమై ఉండేది. కానీ ప్రస్తుతం తెలుగులో ప్రతి సంవత్సరం వందల సంఖ్యలో సాహిత్య రచనలు వెలువడుతున్నాయి. కొన్ని వేల సంఖ్యలో సాహిత్య పాఠకులు ఉన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి తెలుగు సాహిత్యం వెలువడుతూ ఉంది. ఇటువంటి సందర్భంలో తెలుగు ప్రాంతీయ సాహిత్యమా? లేక ప్రపంచ సాహిత్యమా? అని చర్చించాల్సిన అవసరం ఉంది. ఆంగ్ల, ఫ్రెంచ్, జర్మన్ సాహిత్యాల వంటివి ప్రపంచ సాహిత్యంగా భావించినప్పుడు భారత దేశంలో ఉన్న ప్రాంతీయ భాషల్లో ఉన్న సాహిత్యాన్ని ప్రపంచ సాహిత్యంగా పేర్కొనాలా? లేక ప్రాంతీయ సాహిత్యంగా పేర్కొనాలా? అనేటువంటిది ముఖ్యమైనటువంటి ప్రశ్న.

**ప్రపంచ సాహిత్య భావన :**

జర్మన్ రచయిత జోహన్ వోల్ఫ్ గాంగ్ వాన్ గోథే (1749–1832) వరల్డ్ లిటరేచర్ (ప్రపంచ సాహిత్యం) అనే ఆలోచనను 1827 సంవత్సరంలో ప్రపంచానికి పరిచయం చేసినట్లు విమర్శకులు పేర్కొంటున్నారు. మరి కొంతమంది విమర్శకుల అభిప్రాయం ప్రకారం ప్రపంచ సాహిత్యం అనే ఆలోచన అంతకు పూర్వమే ఉన్నప్పటికీ వ్యాప్తిలోకి రాలేదని చెబుతారు.

కొన్ని ఆలోచనలు / సిద్ధాంతాలను నిర్వచించడం సులభం కాదు. నిర్వచనాలకు లొంగని అంశాలు ఎన్నో ఉన్నాయి. ఆ సిద్ధాంతాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి తప్ప నిర్వచించడం కష్టం. ఆ కోవలోకి చెందినటువంటిది ప్రపంచ సాహిత్యం అంటే ఏమిటో నిర్వచించడం. ఒక నిర్వచనం ప్రకారం **'ప్రపంచ సాహిత్యంలో ఉత్తమమైనదిగా సూచించే రచనలో ఒక 'యూనివర్సల్ అప్పీల్' ఉండాలి'..** అని విమర్శకుల భావన. ఈ అభిప్రాయం ప్రకారం సాహిత్యం మూల్యాంకనంలో ఒక కఠినమైన విధానం కనిపిస్తుంది. ఈ నిర్వచనం ప్రకారం కేవలం కొన్ని రచనలు మాత్రమే ప్రపంచ సాహిత్య రచనలుగా నిలుస్తాయి. మరికొంతమంది విమర్శకులు ప్రపంచ సాహిత్యాన్ని చాలా సాధారణంగా పేర్కొంటూ సులభంగా వివరించే ప్రయత్నం చేశారు. వారి అభిప్రాయం ప్రకారం **'సాహిత్యంలో ఉత్తమమైన విలువలను ఉచ్చరించకుండా ప్రపంచ సాహిత్యాన్ని ప్రపంచ సాహిత్యంగా పరిగణించాలని'** పేర్కొన్నారు. ఈ నిర్వచనం స్పష్టంగా ఉన్నప్పటికీ, విపరీతమైన సరళత ఉంది. ఒక నిర్వచనం ప్రకారం చాలా ప్రపంచ సాహిత్యం పాశ్చాత్య సాహిత్యం అని ఆంగ్ల విమర్శకుల భావన. ప్రపంచ సాహిత్యం అంటే కేవలం పాశ్చాత్య సాహిత్యమే కాకుండా తక్కిన సాహిత్యాలను కూడా ప్రపంచ సాహిత్యంగా పరిగణించే క్రమంలో నిర్వచనాన్ని కొంతమంది విమర్శకులు సులభతరం చేశారు.

**ప్రపంచ సాహిత్యం– గోథే ఆలోచనలు :**

గోథే యొక్క వరల్డ్ లిటరేచర్ (ప్రపంచ సాహిత్యం) భావన పందొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలో ఐరోపాలో ప్రజాదరణ పొందింది. అందుకు కారణం ఆ సమయంలో ఆనాడు జర్మనీలో ఉన్న సార్వజనీనమైన (కాస్మోపాలిటన్) రాజకీయ వాతావరణం. అటువంటి సందర్భంలో పారిశ్రామిక విప్లవ రూపంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అభివృద్ధి వైపు నడిచే మార్గం కనిపించింది. ప్రజల్లో చైతన్య వాతావరణం కలిగి ఉండేది. సారవంతమైన భూమితో పాటు ప్రజలు కష్టించే స్వభావాన్ని కలిగి ఉన్నారు.. వీటికి గోథే అపారమైన ప్రతిభ సాహితీ శ్రోతలను ఆకర్షించింది. ఆనాడు ఐరోపాదేశాల మధ్య శాంతియుత సహజీవనం ఉండాలని ప్రజలు కోరుకున్నారు. కానీ అందుకు విరుద్ధంగా నెపోలియన్ వంటి వారు యుద్ధాలను కాంక్షించారు. అటువంటి సందర్భంలో గోథేకు విదేశీయులపట్ల ఉన్న ఆదరణ, విదేశీ పాత్రికేయులు, మేధావులలో ఆయన ప్రతిష్ఠను పెంచింది. ఫలితంగా వారు పేర్కొన్న అభిప్రాయాలు ఇతరులు ఆమోదించే పరిస్థితి ఏర్పడింది. ఆనాటి పాఠకులు, ప్రజలు వస్తువులను పరస్పరం మార్పిడి చేసుకోవడం ద్వారా ప్రజల్లో ఉపయోగం ఎలా ఉంటుందో సాహిత్య రచనల్లో కూడా అంతర్జాతీయంగా పరస్పరం అనువాదం చేసుకొని అధ్యయనం చేసినప్పుడు ఉత్తమ సాహిత్య అధ్యయనానికి బాటలు వేసినట్లు ఉంటుందని భావించారు. ఈ ఆలోచన తర్వాత కాలంలో విమర్శకులు సాంస్కృతిక బహుళజాతివాదం ఆలోచనకు దగ్గరగా ఉందని పేర్కొన్నారు.

వరల్డ్ లిటరేచర్ థియరీ అనే పుస్తకంలో గోథే **'ఒక ఉన్నత లక్ష్యం ఉంది, దానిని ప్రస్తుతానికి నేను ఎత్తి చూపాలనుకుంటున్నాను. ఎక్కడ చూసినా మానవజాతి పురోగతి గురించి, ప్రపంచ, మానవ సంబంధాల భవిష్యత్తు గురించి వింటూ, చదువుతూనే ఉంటాం. దీని స్వభావం ఎలా ఉన్నప్పటికీ, మరింత వివరంగా పరిశోధించడం మరియు నిర్ణయించడం నా కార్యాలయం కాదు, ఒక సాధారణ ప్రపంచ సాహిత్యం ఏర్పడుతోందని నేను విశ్వసిస్తున్నాను.'** అని పేర్కొన్నారు.

గోథే ఆలోచనలు ఉన్నతంగా ఉన్నప్పటికీ అతని ఆలోచనలలో కూడా కొంత పరిమితి ఉందని మరి కొంతమంది విమర్శకుల భావన. ముఖ్యంగా గోథేకు ప్రపంచ సాహిత్యం అంటే యూరోపియన్ సాహిత్యం మాత్రమే, ఈ వాస్తవం అతని ఆలోచనలను నేటి కాలంలో ఉన్న ఇతర సాహిత్యాలనుండి వేరు చేస్తుంది

గోథే కాలం నాటికి జర్మన్ సాహిత్యంలో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. కళలు, సాహిత్యం ఉత్తమ స్థితిలో ఉన్నాయని గోథే భావించారు. ఆ కలలో సాహిత్యం మిగిలిన ప్రపంచంలో తెలియాలని, అది అనువాద రూపంలో సాధ్యమవుతుందని ఆలోచించారు. అప్పటికే సాహిత్యంలో ప్రత్యేక స్థానంలో ఉన్న ఫ్రెంచ్ సాహిత్యానికి భిన్నంగా జర్మన్ సాహిత్యాన్ని వ్యాప్తి చేయాలని గోథే భావించారు. జర్మన్ జాతీయ భావాన్ని తిరిగి ప్రతిష్టించే ఆలోచన ఇక్కడ కనిపిస్తుంది. అయినప్పటికీ ఇతర భాషా సాహిత్యాల పట్ల గౌరవం ఇష్టాన్ని కలిగి ఉన్నట్లు వారి రచనల ద్వారా విమర్శకులు పేర్కొన్నారు.



**ప్రపంచ సాహిత్యం – రవీంద్రనాథ్ ఠాగూర్ అభిప్రాయం :**

1907వ సంవత్సరంలో రవీంద్రనాథ్ ఠాగూర్ వరల్డ్ లిటరేచర్ అనే వ్యాసంలో విశ్వసాహిత్యపు ఆలోచనలను పేర్కొన్నారు. వ్యాస పరిమిత దృష్ట్యా వారి పేర్కొన్న అంశాన్ని తెలుగులో క్లుప్తంగా ఇక్కడ పేర్కొనడం జరిగింది. వారి అభిప్రాయం ప్రకారం **'సాహిత్యాన్ని ఒక నిర్దిష్ట ప్రదేశానికి, కాలానికి పరిమితం చేస్తే అది నిజమైన వెలుగులో చూడబడదు. విశ్వజనీనమైన మానవత్వం సాహిత్యంలో వ్యక్తమవుతుందని గ్రహించినట్లయితే, రెండవదానిలో చూడదగినదాన్ని మనం గుర్తించగలుగుతాము. రచయిత కేవలం రచనా సాధనంగా మారితే తప్ప ఏ సాహిత్య రచనా విజయం సాధించదు. మానవ జాతి భావాలను రచయిత తన ఆలోచనల్లో గ్రహించి, తన రచనలో మానవాళి బాధను వ్యక్తపరిచినప్పుడే ఒక రచన సాహిత్య ఉత్తమ శ్రేణి రచనలలోకి చేరుతుంది. సాహిత్యాన్ని విశ్వమానవుడు, మహానుభావుడు నిర్మించిన ఆలయంగా మనం భావించాలి.'** అని పేర్కొన్నారు.

**ప్రపంచ సాహిత్యంగా తెలుగు :**

ఆంగ్లంలో లభిస్తున్న సమాచారాన్ని విశ్లేషించినప్పుడు తెలుగు సాహిత్యం అనేది ప్రాంతీయ సాహిత్యమా? లేక ప్రపంచ సాహిత్యమా? అనేటువంటి ఆలోచన వస్తుంది. భారతదేశం ఒక ప్రత్యేక దేశంగా 1947 తర్వాత మాత్రమే మనం పేర్కొంటున్నాము. అంతకు పూర్వం చిన్నచిన్న రాజ్యాలు ఉన్న ఒక చిన్నపాటి ప్రపంచంగా భారతదేశాన్ని భావించాలి. 11వ శతాబ్దంలో తెలుగు ప్రాంతాన్ని పలు రాజ్యాలు పరిపాలించాయి. చిన్నచిన్న రాజ్యాలుగా దక్షిణ భారతదేశంలో తెలుగు ప్రాంతాలు ఉన్నాయి. నన్నయ భారతాన్ని రచించే కాలం నాటికి రాజరాజ నరేంద్రుడు పరిపాలిస్తున్న రాజమహేంద్రవరం చాలా చిన్న రాజ్యం. అటువంటి రాజ్యాలు ఆనాడు తెలుగు ప్రాంతంలో చాలా ఉన్నాయి. మనం నివసిస్తున్న రాజ్యానికి వెలుపల ఉన్న ప్రాంతాన్ని మరొక రాజ్యాంగాన్ని లేదా ఇప్పుడున్న పరిభాషలో చెప్పాలంటే ప్రపంచంలో మరొక ప్రాంతంగా పేర్కొనాలి. గతంలో సోక్రటీస్, అరిస్టాటిల్ కాలం నాటి గ్రీకు ప్రపంచంలో వెలసిన కాలంలో జనాభా మరియు సాహిత్య పాఠకులు పరిమితంగానే ఉన్నారు. కానీ ఆనాడు వెలువడిన సాహిత్యాన్ని ఈనాడు ప్రపంచ సాహిత్యంగా మనం పేర్కొంటున్నాం. అదేవిధంగా గమనించినప్పుడు 11 శతాబ్దం నాటికి తెలుగు భాష పాతికకు పైగా చిన్న చిన్న రాజ్యాలలో వేల సంఖ్య జనాభాగా ఉండింది.

ఇదే విషయాన్ని సులభంగా చెప్పడానికి మరొక ఉదాహరణగా తీసుకొని చెప్పవచ్చు. ఉదాహరణకు ఇటీవల కాలంలో విశ్వవిద్యాలయాలలో జరుగుతున్న సాహితీ సదస్సులు విశ్వవిద్యాలయ స్థాయిలోనా, రాష్ట్రస్థాయిలోనా, జాతీయస్థాయిలోనా, ప్రపంచ స్థాయిలోనా అనేది ముఖ్యమైన విషయం. సదస్సులో ఇతర ప్రాంతం నుంచి ప్రతినిధులు ఉంటే దాన్ని జాతీయ సదస్సుగాను ఇతర దేశంలో నుంచి ప్రతినిధులు ఉంటే దాన్ని ప్రపంచస్థాయి సదస్సుగాను పేర్కొంటున్నారు. అలాగే తెలుగు భాష ఆనాడు వారి స్థానిక ప్రాంతంతో పాటు సుదూర ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రాంతాలలో కూడా ప్రజల వ్యవహారంలో ఉండడంతో పాటు ఆ భాషలో రచనలు వెలబడ్డాయి. ఆ విధంగా చూసినప్పుడు 11వ శతాబ్దం నాటికి తెలుగు ప్రపంచ భాష. ఆనాటి లెక్కల ప్రకారం తెలుగు భాష కనీసం 20 నుంచి 30 రాజ్యాలలో వ్యవహారంలో ఉండేది అని చరిత్ర ద్వారా తెలుసుకోవచ్చు.

ఆచరణాత్మకంగా ప్రపంచ సాహిత్య నిర్వచనాన్ని విస్తృతపరచ వలసిన అవసరం ఉంది. ప్రపంచ సాహిత్యానికి ముఖ్యమైన ఆధారం అనువాదాలు లేదా అనుసృజనలు. ఏదైనా ఒక రచనలో విశ్వజనీనమైన అంశం ఉన్నపుడు విశ్వ సాహిత్యంగా పేర్కొనవచ్చు. ఆ రచనలు చేసిన కవిని విశ్వకవిగా పేర్కొనవచ్చు. ప్రపంచ సాహిత్యానికి ముఖ్యమైన ఆధారం అనువాదాలు లేదా అనుసృజనలు. ఇప్పుడు అన్ని రకాల భాషల్లో రాసిన సాహిత్యం అనువాద రూపంలో లభిస్తూ ఉంది. ఈ కారణం వలన ప్రతి పాఠకుడు, తన ప్రాంతంతో సంబంధం లేకుండా అనువాదాల ఆధారంగా ప్రపంచ సాహిత్యాన్ని అధ్యయనం చేసే అవకాశం ఉంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి సాహిత్య



రచనల్లో క్లాసిక్‌గా చేరుకోదగినటువంటిది వ్యాసమహర్షి రచించిన మహాభారతం. తెలుగులో వెలువడినటు వంటిది వ్యాసమహర్షి రచించిన వ్యాస మహాభారత అనుసృజనగా తెలుగులో లభిస్తుంది. ఆ విధంగా చూసినప్పుడు తెలుగులో మొదట వెలువడినది ప్రపంచ సాహిత్యంలో భాగమైన మహాభారత రచన. తెలుగు సాహిత్యంలో మొదటికవిగా పేర్కొంటున్న నన్నయ విశ్వసాహిత్యాన్ని తెలుగువారికి పరిచయం చేసే క్రమంలోని మహాభారతాన్ని అనుసృజన చేసినట్లు భావించి విశ్వసాహిత్య అధ్యయనం తెలుగులో పదకొండవ సాహిత్య శతాబ్దంలోనే ప్రారంభమైనట్లు పేర్కొనవచ్చు. తర్వాత కాలంలో వచ్చిన వీరశైవ రచనలు సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపి కులవర్గ రహిత సమాజం కోరుకున్నట్లు కనిపిస్తుంది. తెలుగులో 19వ శతాబ్దం వరకు వెలువడిన సాహిత్యంలో ఎక్కువభాగం సంస్కృతం నుంచి లేదా ఇతర భాషల్లో ఉన్న సాహిత్యాన్ని తెలుగులోకి అనుసృజనలు చేసినట్లు కనిపిస్తుంది. తర్వాత కాలంలో వచ్చిన ముఖ్యమైన రచనలన్నీ భాషా పరంగాను లేదా వస్తువు పరంగాను కూడా ఇతర భాషల్లో లేదా ప్రాంతాల్లో ప్రముఖంగా ఉన్నవే. శ్రీనాథుని రచనలు, పోతన ఆంధ్ర మహాభాగవతం, ప్రబంధ యుగంలో వెలసిన ముఖ్యమైన రచనలు అన్నీ కూడా వస్తు పరంగాను భాషాపరంగాను ఇతర భాషల్లో ఉన్న అంశాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఈ అంశాలను పరిశీలించినప్పుడు తెలుగు రచనలు, రచయితలు, ప్రపంచ సాహిత్యంలో భాగంగా కనిపిస్తాయి. ప్రపంచ సాహిత్యాన్ని తెలుగు వారికి పరిచయం చేసినట్లు మనం అర్థం చేసుకోవాలి. ప్రపంచ సాహిత్య అధ్యయనం అనేది చాలా సంవత్సరాల క్రితమే తెలుగులో ప్రారంభమైనట్లు భావించాలి.

ఇతర ప్రాంతాలలో ఉన్న సంస్కృతీ సంప్రదాయాలను తెలుగువారికి పరిచయం చేసినట్లుగా భావించాలి. ముఖ్యంగా సంప్రదాయ సాహిత్యంలో తెలుగు సంస్కృతితో పాటు ఇతర భాష సంస్కృతులను రచనల్లో పేర్కొన్నారు. తర్వాత కాలంలో ఇతర ప్రాంతాల్లో ఉన్న సంప్రదాయాలు మన ప్రాంతంలో కొనసాగడం వలన అవి తెలుగు సంప్రదాయాలుగా మనం భావిస్తూ ఉన్నాము. ఏది తెలుగు సంప్రదాయం, ఏది కాదని తెలుసుకోవడం ప్రస్తుతం కష్టమైన విషయం.

తెలుగు సాహిత్యంలో కొంతమంది కవులను విశ్వ కవులు అని మనం పేర్కొంటున్నాం. ఉదాహరణకు వేమన, గుర్రం జాషువా గారికి విశ్వకవి అనే పేరుతో సంబోధిస్తున్నాం. విశ్వకవులు తెలుగులో ఉన్నప్పుడు మరి తెలుగులో వెలువడుతున్నటువంటి సాహిత్యాన్ని విశ్వసాహిత్యంగా పేర్కొనలేమా? కొన్ని సందర్భాలలో కొన్ని నిర్వచనాలు, అంశాలు అన్ని భాషలకు సాహిత్యాలకు అన్వయం కావు. అటు ఆంగ్లంలోనూ తెలుగులోనూ ఏది విశ్వసాహిత్యం? ప్రపంచ సాహిత్యాన్ని ఎలా అధ్యయనం చేయాలనేటువంటిది క్లిష్టమైన విషయం. తెలుగులో విశ్వసాహిత్యం అనే అంశం చర్చకు వచ్చినప్పుడు తెలుగులో వెలువడిన రచనలు తప్ప మిగిలిన భాషల్లో ఉన్న రచనలను పేర్కొంటున్నాం. ఉదాహరణకు ప్రపంచ కథాసాహిత్యం పేరుతో సాకం నాగరాజు, వాకా ప్రసాద్‌లు ఒక కథా సంకలనాన్నీ తీసుకు వచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా సాహిత్యంలో తిరుగుబాటు ఉద్యమాలు అనే పేరుతో నిఖిలేశ్వర్ ఒక పుస్తకాన్ని తీసుకొచ్చారు. అందులో ప్రపంచ సాహిత్యంలో యువతరం తిరుగుబాటు, ఈ తిరుగుబాటు ఎందుకు? ఆఫ్రికాలో పెల్లుబికిన ప్రజా సాహిత్యం, చీకటి అడవులలో వినిపించిన వేకువ గీతం, హిందీలో నయీ కవిత.. మొదలైన వ్యాసాలు ఉన్నాయి. అయితే ఇందులో కనిపిస్తున్నవి తెలుగు సంబంధించి రెండు వ్యాసాలు మాత్రమే ఉన్నాయి. ప్రపంచ సాహిత్యాన్ని పరిచయం చేయడం అంటే మన భాషలో ఉన్న సాహిత్యాన్ని తప్ప తక్కిన భాషల్లో ఉన్న సాహిత్యాన్ని పరిచయం చేయడం అనే అభిప్రాయం ఉంది.

అయితే ప్రస్తుతం తెలుగు ప్రపంచ స్థాయిలో ఎలా ఉందని గమనించినప్పుడు భిన్నమైన అభిప్రాయం కలుగుతుంది. ఆధునిక విద్య ఫలితంగా వలసలు పెరిగాయి. ప్రయాణాలు, వలసలు, ప్రచురణలు ప్రపంచ సాహిత్యాన్ని దగ్గరకు చేస్తున్నాయి. తెలుగువారు నేడు ప్రపంచంలోని ముఖ్యమైన దేశాలలో నివశిస్తున్నారు. అక్కడ వారి అనుభవాలను తెలుగు పాఠకులకు సాహిత్య రచనల రూపంలో అందిస్తున్నారు. ప్రవాస సాహిత్యం / డయాస్పోరా సాహిత్యం నేడు సాహిత్యంలో కొత్త విషయాలను పరిచయం చేసింది. తెలుగులోని ముఖ్యమైన రచనలు ఆంగ్లంలోకి అనువాదమయ్యాయి. వేల్చేరు నారాయణ రావు గారు వంటి వారు ప్రాచీన తెలుగు సాహిత్యానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన రచనలను ఆంగ్లంలోకి అనువదించారు. అనువాద స్థాయి ఎలా ఉన్నప్పటికీ తెలుగు అనువాద రచనలను ప్రపంచ స్థాయి ప్రచురణ సంస్థలు పుస్తకాలను

ముద్రించడం వలన తెలుగు పుస్తకాలు ఆంగ్ల పాఠకులకు ప్రపంచవ్యాప్తంగా పరిచయమయ్యాయి.

**తెలుగును ప్రపంచ సాహిత్యం చేయడంలో అంతర్జాల సాహిత్యం పాత్ర :**

అంతర్జాల సాహిత్యం 1990 తర్వాత ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. కేవలం కంప్యూటర్ తెర పైన ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా లభిస్తున్న సాహిత్యాన్ని మాత్రమే అంతర్జాల సాహిత్యంగా పేర్కొంటున్నారు. ఈ అంతర్జాలంలో ఉన్న సాహిత్యం ముద్రణ రూపంలో లభించదు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అంతర్జాల సాహిత్య అధ్యయనం ప్రత్యేకంగా కనిపిస్తుంది అంతర్జాలం పరిచయమైపోయిన తర్వాత ప్రపంచ దృక్పథాన్ని సాహిత్యాన్ని మార్చేసింది. ఈ అంతర్జాలం కారణంగా ఒక సాహిత్యాన్ని కేవలం ఒక ప్రాంతానికి పరిమితం చేయడానికి అవకాశం లేదు. ప్రపంచం మొత్తం ఒక గ్లోబల్ విలేజ్ గా మారిపోయింది. ఈ గ్లోబల్ విలేజ్ లో అన్ని భాషలు సాహిత్యాలు సమానమే. అన్ని భాషలకు సాహిత్యాలకు ప్రపంచ స్థాయి గౌరవం ఉంది. అందుకు కారణం అంతర్జాలంలో లభిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం. ఒక భాషలో చెప్పిన అంశాన్ని అంతర్జాలంలో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో మరొక భాషలోకి సులభంగా అనువదించుకోవచ్చు. కొన్ని సందర్భాలలో ప్రతి అంశం కూడా ఉత్తమంగా అనువాదం కాకపోయినప్పటికీ సామాన్య విషయం ఒక భాష నుంచి మరొక భాషకు అర్థమయ్యే విధంగా ఉంది. ఉదాహరణకు అంతర్జాల పత్రికలలో ప్రచురితమైనటువంటి అంశాలు ప్రపంచంలోని ముఖ్యమైన భాషల్లోకి అనువాదం చేసుకొనే వెసులుబాటును అంతర్జాలం కల్పించింది. పాఠకుడు తనకు నచ్చిన అంశాన్ని ఎంపిక చేసుకొని తనకు నచ్చిన భాషలోకి అనువాదం చేసుకొని చదువుకునే వెసులుబాటు ఉంది. అంతేకాకుండా నచ్చిన అంశానికి తిరిగి అక్కడే తన అభిప్రాయాన్ని వెలిబుచ్చే అవకాశం ఉంది. ఈ కారణంగా పాఠకుడికి రచయితకు మధ్య ప్రత్యక్ష సంబంధం తక్షణమే కలిగే అవకాశం ఉంది. కొన్ని సందర్భాలలో ఆరోగ్యకరమైన చర్చ మరికొన్ని సందర్భాలలో వివాదాలకు అవకాశాలు ఉన్నాయి. అయినప్పటికీ ఒక రచన స్థానిక భాష నుంచి ప్రపంచ భాషకు మారడమే కాకుండా పాఠకుల సంఖ్యను పెరగడానికి అంతర్జాల సాహిత్యం దోహదపడుతూ ఉంది. తెలుగులో ఇప్పటికే ప్రముఖమైనటువంటి అంతర్జాల పత్రికలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా ఈమాట, విహంగా, మధురవాణి, కౌముది, సృజన రంజని, కొలిమి, ఔచిత్యం, సారంగా మొదలైనవి కేవలం సాహిత్య పత్రికలు. ఇవి అంతర్జాలం ద్వారా నడుస్తున్నటువంటి పత్రికలు. పత్రిక పుస్తక రూపంలో ముద్రణ లేదు. ఇందులో కొన్ని పత్రికలు విదేశాల నుంచి నడుస్తున్నాయి. కొన్ని పత్రికలు ప్రమాణాలతో కూడిన సాహిత్యాన్ని పాఠకులు




అందిస్తున్నాయి. తెలుగు ప్రాంతాలతో పాటు విదేశాలలోనూ తెలుగు సాహిత్య రచన వ్యాసంగం జరుగుతూ ఉంది. లక్షలమంది తెలుగువారు విదేశాలలో నివసిస్తున్నారు. వందల సంఖ్యలో సాహిత్య రచనలు వస్తున్నాయి. ఇటువంటి సందర్భంలో తెలుగును ప్రాంతీయసాహిత్యంగా పేర్కొనాలా? లేక ప్రపంచ సాహిత్యంగా పేర్కొనాలా?

సామాజిక మాధ్యమాలలో లభిస్తున్న సాహిత్యం విద్యా సమాచారంతో పాటు వినోదాన్ని కలిగిస్తూ ఉంది. సాహిత్యం నచ్చన యాసలో రాసుకునేలా, చర్చించుకునేలా సామాజిక మాధ్యమాలు అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సామాజిక మాధ్యమాలలో సాహిత్యాన్ని ప్రచురించుకునే అవకాశం కలిగింది. ముఖ్యంగా ఎటువంటి ఖర్చు లేకుండా తన సాహిత్య రచనలు పాఠకులకు పంచుకునే సౌకర్యం కలిగింది. ఫేస్బుక్, వాట్సప్ వంటి సామాజిక మాధ్యమాలలో సాహిత్యానికి సంబంధించి అనేక సమూహాలు ఉన్నాయి. ఒక్కొక్క సమూహంలో వందల సంఖ్యలో పాఠకులు ఉంటున్నారు. కొన్ని సందర్భాలలో ఆరోగ్యకరమైన చర్చ, మరికొన్ని సందర్భాలలో వివాదాలు విమర్శలు కొనసాగుతూ ఉన్నాయి. సామాజిక మాధ్యమాల కారణంగా అనేకమంది కొత్త రచయితలు పుట్టుకొస్తున్నారు. కొన్ని సమూహాలు ఆరోగ్యకరమైన చర్చ జరిగినప్పుడు కొత్త రచయితలు నేర్చుకోవడానికి అనేక అవకాశాలు సామాజిక మాధ్యమాలు కనిపిస్తున్నాయి. అలాగే అప్పటికే పేరును రచయితలకు ప్రత్యేక సమూహాలు ఉండడంతో పాటు పాఠకుల ఆదరణ ఎక్కువగా ఉంటుంది. పాఠకుల సంఖ్య పెరిగేకొద్దీ భాషా గౌరవం పెరుగుతుంది.

ప్రస్తుతం ప్రపంచం సాహిత్యంగా గుర్తింపు పొందుతున్న భాషలలో ఉన్న జనాభా, సాహిత్య పాఠకులతో పోల్చినప్పుడు తెలుగువారి జనాభా పాఠకులు కూడా దాదాపు సమానంగానే ఉన్నారు. ఉదాహరణకు ఫ్రాన్స్, జర్మనీ మొదలైన దేశాల జనాభాతో దగ్గరగా లేదా కొంచెం ఎక్కువే తెలుగు వారి జనాభా ఉంది. రచనల సంఖ్య కూడా ఆ స్థాయిలో ఉంది. (రచనలో నాణ్యత విషయాన్ని ఇక్కడ ప్రస్తావించకూడదు. ఇదే విషయాన్ని ప్రపంచ సాహిత్య సిద్ధాంతం అనే అంశంలో కొంతమంది విమర్శకులు కూడా పేర్కొన్నారు)

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-4 | April 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/apr_2023/full_papers/april23_11.php

# 11. సైద్ధాంతికవిమర్శ: మౌలికాంశాలు



**డా. వెంకట రామయ్య గంపా**
తెలుగు సహాచార్యులు,
ఆధునిక భారతీయభాషలు మరియు సాహిత్యాధ్యయనశాఖ,
ఢిల్లీ విశ్వవిద్యాలయం – 110007, ఢిల్లీ.
సెల్: +91 9958607789. Email: gvramaiah@gmail.com

**వ్యాససంగ్రహం:**

భారతీయభాషాసాహిత్యాల్లో సిద్ధాంతం, విమర్శలకు ఒక ప్రత్యేకస్థానం ఉంది. ప్రాచ్య, పాశ్చాత్య విమర్శపద్ధతులను ఆలంబనంగా చేసుకుని విమర్శన రంగం కొత్తపుంతలు తొక్కింది. సృజనాత్మక ప్రక్రియలతో సమానంగా విమర్శలస్థాయి, స్థానంకూడా ద్విగుణీకృతమౌతూ వచ్చింది. సిద్ధాంత, విమర్శ, విమర్శకుల దృక్పథాలను సునిశితంగా, సప్రమాణంగా అధ్యయనం చేయడం, సిద్ధాంతఅధ్యయనం వల్ల కలిగే ప్రయోజనాలను చర్చించడం, దానివల్ల కలిగే ప్రతికూలలక్షణాలను పేర్కొనడం ఈ వ్యాసం ప్రధానోద్దేశం.

**Keywords:** సిద్ధాంతం, విమర్శ, తెలుగు పరిశోధన, సిద్ధాంత అధ్యయనం, అకడమిక్ విమర్శ

**ఉపోద్ఘాతం:**

తెలుగు సాహిత్యంలో సృజనాత్మక రచనల సంఖ్య వాసిలో ఎక్కువగానే ఉందని చెప్పవచ్చు. కానీ అందులో కాలానికి నిలబడే రచనలు ఎన్ని అనేది సందేహం! అందుకు కారణం రచనలు చేస్తున్నవారు కావలసిన అధ్యయనం చేయటం లేదనేది విమర్శకుల భావన. విమర్శకులు రచనలను సరైన పద్ధతిలో చర్చించడం లేదు, కావున రచయితలకు వారి రచనల్లోని తప్పును తెలుసుకునే అవకాశం లభించడం లేదని రచయితల అభిప్రాయం. ఈ రెండు వాదనలు ఏది సరైనవే. అయితే విమర్శ పరంగా చూసినప్పుడు తెలుగులో రావాల్సినంత స్థాయిలో విమర్శనాత్మక రచనలు రావటం లేదనేది సాహితీ అభిమానుల ఏకాభిప్రాయం. ఈ విషయం కేవలం తెలుగు సంబంధించిన విషయమే కాకుండా తక్కిన (భారతీయ) భాషలకు వర్తిస్తుంది.

**ప్రధానవిషయం:**

ఇటీవల కాలంలో ఒక ప్రముఖ విమర్శకుడితో తెలుగులో నేటి సాహిత్య విమర్శ గురించి ప్రస్తావిస్తే వారి అభిప్రాయం చాలా ఆసక్తిగా అనిపించింది. వారి అభిప్రాయం ప్రకారం 'తెలుగులో ఉన్న విమర్శకులకు అకడమిక్ విమర్శనా పద్ధతులు అంతగా నచ్చవు. అలాగే అకడమిక్ లో ఉండి విమర్శ చేసే వారికి సాధారణ పద్ధతిలో ఉండే విమర్శనా పద్ధతులు రుచించవు' అని పేర్కొన్నారు. విమర్శకు సంబంధించి భిన్నాభిప్రాయాలు ఉండటం ఆసక్తికరమైన విషయం.

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-4 | April 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/apr_2023/full_papers/april23_11.php

తెలుగులో వస్తున్న విమర్శనా గ్రంథాలు తక్కువ. అందులోనూ సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకొని వచ్చే గ్రంథాలు మరీ తక్కువ. విమర్శక రచనలలో సిద్ధాంతానికి సంబంధించిన అంశాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. ఇటువంటి పరిస్థితి నేడు అకడమిక్స్ లోనూ కనిపిస్తూ ఉంది. 'అకడమిక్స్ లోనూ ఇటీవల కాలంలో సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకొని పరిశోధన చేసే వారి సంఖ్య తగ్గిపోయింది. కేవలం విషయ వివరణ లేదా విశ్లేషణ మాత్రమే కనిపిస్తుంది' అని ప్రముఖ విశ్వవిద్యాలయంలో పని చేసి పదవీ విరమణ పొందిన ఆచార్యుల వారు పేర్కొన్నారు.

గతంలో ప్రాచ్య, పాశ్చాత్య సాహిత్య విమర్శకులు సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకొని రచనలు చేశారు. కానీ నేడు సాహిత్య విమర్శ అంటే ఒక రచనను సమీక్ష చేయడం లేదా విశ్లేషణ పేరుతోటి కొన్ని అభిప్రాయాలు చెప్పడంగా మారిపోయింది. సాహిత్య విమర్శలో సిద్ధాంత ఆవశ్యకతను విమర్శకులు వదిలిపెట్టినట్టు కనిపిస్తుంది. చాలా కొద్దిమంది విమర్శకులు మాత్రమే తమ విమర్శలో సిద్ధాంతాన్ని అన్వయం చేస్తున్నారు. భారతీయ సాహిత్యంలో ముఖ్యమైన విమర్శక అంశాలన్నీ సిద్ధాంతం పేరుతోనే కనిపిస్తాయి. ఉదాహరణకు ధ్వని సిద్ధాంతం, రస సిద్ధాంతం, వక్రోక్తి సిద్ధాంతం మొదలైనవి. పాశ్చాత్య దేశాలలో విమర్శలో సిద్ధాంత అన్వయం అత్యంత ముఖ్యమైన అంశంగా భావిస్తారు.

భారతీయ మరియు పాశ్చాత్య దేశాలలో సిద్ధాంతంతో పాటు సిద్ధాంత కర్తలకు ప్రత్యేక స్థానం ఉంది. ఉదాహరణకు సమకాలీన పాశ్చాత్య సాహిత్యంలో అత్యంత ప్రముఖమైన విమర్శకుడు ఎవరు అనే విషయంపై చర్చ జరిగినప్పుడు కొంతమంది ప్రముఖ విమర్శకుల సమాచారం కింది విధంగా ఉంది.

"నేటి సాహిత్య విమర్శలో పేర్కొనదగిన విమర్శకుడు ఎవరు? పరిశోధకులు, విమర్శకులు, పండితులు తమ స్థాయిని కొలిచే మార్గాలలో ఒకటి, వారి రచనలను వారి సహచరులు ఎంత తరచుగా ఉటంకించారో తెలుసుకోవడం.. అధిక సంఖ్య గల కళలు, మానవీయ ఉల్లేఖన సూచి లెక్కలో ఖచ్చితంగా గణాంకాలు నమోదు చేయబడతాయి. ఇది ఒక ఆకర్షణీయమైన సమాచార నిధి. ఉదాహరణకు, 1980ల ప్రారంభంలో ఫ్రెంచ్ సిద్ధాంతకర్తల రచనల ఉల్లేఖనాలను ఖచ్చితంగా నమోదు చేయబడింది మిచెల్ ఫౌకాల్ట్, రోలాండ్ బార్తేస్ ల రచనలు కళలు మరియు మానవీయ శాస్త్ర రంగాలలో అగ్రగామిగా ఉల్లేఖించబడ్డారు. వారి సిద్ధాంతాల ఉల్లేఖనాలు వందల సంఖ్యలో ఉన్నాయి.

**తాజాగణాంకాల వివరాలు కింద పేర్కొనబడ్డాయి:**

**AHCI:** టెర్రీ ఈగల్టన్: 415, ఫ్రాంక్ కెర్మోడ్: 208, ఎలైన్ షోల్టర్: 154, జాక్వెస్ డెరిడా: 164, మిచెల్ ఫౌకాల్ట్: 72, రోలాండ్ బార్తేస్: 64, జెర్మైన్ గ్రీర్: 24". (సదర్లాండ్, జాన్. హౌ లిటరేచర్ వర్క్స్ 50 కీ కాన్సెప్ట్స్, పుట.82.)

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-4 | April 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/apr_2023/full_papers/april23_11.php

పైన పేర్కొన్న వారందరూ పాశ్చాత్య సాహిత్యంలో ప్రముఖ సిద్ధాంత కర్తలు, విమర్శకులు. వారి గురించి AHCI (The Arts and Humanities Citation Index) లో లభించిన సమాచారం. ఇదే పద్ధతిని తెలుగు సాహిత్య విమర్శకులకు అన్వయం చేస్తే ఎటువంటి ఫలితం వస్తుందో మనం ఊహించవచ్చు. ఇలాంటి అంశాలను పరిశీలించడం ద్వారా తెలుగు సాహిత్య విమర్శలో సిద్ధాంతానికి క్రమంగా ప్రాముఖ్యత తగ్గిపోతూ ఉంది.

## సిద్ధాంతం:

సిద్ధాంతం అంటే ఏమిటి? అనే దానికి నిఘంటువుల్లోనూ, పుస్తకాలలో చాలా నిర్వచనాలు ఉన్నాయి. వ్యాస పరిమితి దృష్ట్యా కింద ఒక నిర్వచనాన్ని ఉటంకించడం జరిగింది.

**“ఒక సిద్ధాంతం ప్రపంచాన్ని చూడటానికి లేదా ఊహించడానికి మార్గాలను ప్రతిపాదిస్తుంది, అది మన జ్ఞానాన్ని అభివృద్ధి చేస్తుంది. భౌతిక శాస్త్రాలలో, ఒక సిద్ధాంతం అనేది ప్రపంచం యొక్క ప్రతిపాదిత వివరణ, దీనిని పరిశోధన మరియు అన్వేషణ ద్వారా ధృవీకరించాలి. సాహిత్యం, సంస్కృతి గురించిన సిద్ధాంతాలు అంతకు భిన్నమైనమైనవి ఏమీ కావు.**” (ర్యాన్, మైఖేల్. (ఎడి.) ది ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ లిటరరీ అండ్ కల్చరల్ థియరీ, పుట.13.)

సైన్స్ లో ఉపయోగించే సిద్ధాంతానికి, సాహిత్యంలో ఉపయోగించే సిద్ధాంతానికి కొంత భేదం ఉంది. సాహిత్య అధ్యయనంలో సిద్ధాంతం సాహిత్య స్వభావాన్ని వివరించే వివరణ కాదు, ఇది ఒక సమూహ రచనా పద్ధతి లేదా ఆలోచనా విధానం. దీని పరిమితులను నిర్వచించడం చాలా కష్టం. ఆధునిక కాలంలో సాహిత్య సిద్ధాంతంతో పాటు సాహిత్యేతర విభాగాలలోని సిద్ధాంతాలను ఉపయోగించి సాహిత్యాన్ని విశ్లేషించడం మరొక పద్ధతి. ఈ విధానం వలన ఫలితాలలో చాలా మార్పు కనిపిస్తుంది. మానవశాస్త్రం (ఆంత్రోపాలజీ), చరిత్ర, జెండర్ స్టడీస్, భాషాశాస్త్రం, తత్వశాస్త్రం, రాజనీతి సిద్ధాంతం, మనోవిశ్లేషణ సిద్ధాంతం మొదలయిన విభాగాలలోని సిద్ధాంతాలను ఉపయోగించి సాహిత్య విమర్శ చేస్తున్నారు.

సిద్ధాంత అన్వయంలో ఫలితాలు ఒకే రకంగా ఉండవు. ఆ ఫలితాలు విమర్శకుడి ఇంగిత జ్ఞానం (కామన్ సెన్స్)పై ఆధారపడి ఉంటుంది. సిద్ధాంతం యొక్క ప్రధాన బలం ‘కామన్ సెన్స్’. శబ్దం యొక్క అర్థం, రచన అనేవి సాహిత్యానుభవం మరియు కామన్ సెన్స్ కు సంబంధించిన అంశాలు. సిద్ధాంత అన్వయంలో ఇంగిత జ్ఞానం (కామన్ సెన్స్) చాలా ప్రశ్నలను లేవనెత్తుతుంది. ‘కామన్ సెన్స్’ అనేది తేలిగ్గా తీసుకునేది కాదు. వాస్తవానికి అది ఒక చారిత్రక నిర్మాణ సత్యం. ఉదాహరణకు ఒక రచనకు సంబంధించిన శబ్దానికి ఉన్న అర్థం నిఘంటువులోని అర్థంతో పాటు వక్త మనస్సులో ఏర్పరుచుకున్న భావన కూడా. అదే విధంగా రచన ఒక అనుభవంలో లేదా అది వ్యక్తీకరించే పరిస్థితిలో సత్యం ఎక్కడో ఉన్నదో తెలుసుకునే ప్రయత్నం చేస్తుంది. ఆ సత్యం ఒక నిర్దిష్ట పద్ధతిలో ఉందా? లేదా? అని తెలుసుకునే ప్రయత్నం జరుగుతుంది. ఇలా సత్యాన్ని నిర్దిష్ట పద్ధతిలో తెలుసుకునే దారిని చూపేదే సిద్ధాంతం.

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-4 | April 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/apr_2023/full_papers/april23_11.php

**సిద్ధాంత అధ్యయనం వలన కలిగే ప్రయోజనాలు:**

1. విమర్శకుడు రచనకు సంబంధించిన అన్నీ అంశాలు తనకు తెలుసని అనుకుంటాడు. సిద్ధాంతం తత్వశాస్త్రం, భాషాశాస్త్రం, చరిత్ర, రాజకీయ సిద్ధాంతం, మానసిక విశ్లేషణ నుండి ఆలోచనలను మిళితం చేస్తుంది కాబట్టి, విమర్శకులు వారు చదువుతున్న గ్రంథాలు సాహిత్యేతర రచనలతో అన్వయం చేసి చర్చించవచ్చు. ఇలా అన్వయం చేయడం వలన కొన్ని రచనలు సంపన్నమైనవిగా, శక్తివంతమైనవిగా, ఆదర్శవంతమైనవిగా నిరూపించవచ్చు

2. నూతన సిద్ధాంతాన్ని నేర్చుకోవడం/ అర్థం చేసుకోవడం విలువైన రచనను పాఠకుడు కొత్త మార్గాల్లో అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది.

పారిశ్రామిక రంగానికి చెందిన ఫ్యాక్టరీలు, ఎస్టాబ్లిష్ మెంట్లు మొదల్కెనవాటి నిర్వహణలో కార్మికులను భాగస్వాములను చేసేందుకు తగిన శాసనాలను ప్రభుత్వాలు రూపొందించాలి. (1977లో జరిగిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ అధికరణం అదనంగా చేర్చబడింది)" అని ఉంది. కానీ పైన పేర్కొన్న అంశాలు ఏవి అమల్కెనట్లు కథలో కనిపించదు. అందుకు కారణాలు చాలానే ఉన్నాయి. సంస్థల నడిపించేవారు బాధ్యత తీసుకోకపోవడం, బహుళజాతి సంస్థల ప్రలోభాలకు లోన్కె బాధ్యతల్లో ఉన్న వారు తప్పు దారిలో వెళ్లడం. అంతకు పూర్వం ఉన్నటువంటి అధికారి లంచాలకు అలవాటు పడడం, పరిశ్రమలు మూత పడటానికి కారణం. లాభాల్లో ఉన్న పరిశ్రమను ప్రైవేటు రంగ పరిశ్రమ 'స్వతంత్ర స్టీలు' తమ లాభాల కోసం వివిధ మార్గాల ద్వారా ప్రభుత్వ రంగ సంస్థను మూసి వేయడానికి ప్రయత్నం చేసి, సఫలీకృతం అయింది. దీని ఫలితంగా ప్రభుత్వ సంస్థలో పనిచేసే ఎంతో మంది కార్మికుల జీవితాలు అగమ్యగోచరంగా తయారయ్యాయి. "ఫ్యాక్టరీలో నిరవధికంగా లాకవుట్ ప్రకటించబడింది. వాగ్యుద్ధం... తోపులాట... టియర్ గ్యాస్.. తుపాకీ మందు వాసన. కాల్పుల్లో ఏడుగురు ప్రాణాలు వదిలారు. సనా, నాగభూషణం కూడా వాళ్ళల్లో ఉన్నారని మరుసటి రోజు పేపర్లో వచ్చింది. అంతకుముందు రోజు వచ్చిన దినపత్రిక ఒకటి జాజిచెక్క బల్ల మీద గత నాలుగేళ్ళుగా ఇంకా భద్రంగా అలాగే ఉంది. రాజారావు ఆ బల్ల దగ్గరికి నడిచి దాని మీది దుమ్ము దులిపి, గోధుమ రంగు చారికలతో అతుక్కుపోయిన పేజీలని జాగ్రత్తగా తెరిచి చూస్తున్నాడు. మొదటి పేజీలో హెడ్లైన్ ఉంది ఆ వార్త" అని కథలో రచయిత చెబుతారు. పని చేసే ప్రదేశాలలో మానవీయత, ప్రసూతి సౌకర్యాలు కల్పించాలి అనేటువంటి ఆదేశ సూత్రంలో మానవీయత ఎక్కడా కనిపించలేదు. ఫ్యాక్టరీల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలనేటువంటి ఆదేశ సూత్రం ఇక్కడ పూర్తిగా కనుమరుగై పోయింది కార్మికులకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా యాజమాన్యం పూర్తిగా విస్మరించింది. కార్మికులు పరిశ్రమను తమ శక్తి మేరకు నడుపుకోవడానికి ఇవ్వలేదు. పరిశ్రమలు నడిచిన కారణంగా ప్రపంచీకరణ ముఖ్య లక్షణమైన వస్తు సంస్కృతి ప్రారంభమయింది. వస్తువులను కొనడానికి వ్యక్తులు తాహతుకు మించి ఖర్చు చేయడం మొదలుపెట్టారు. సంపాదించిన మొత్తాన్ని వస్తువుల కొనుగోలుకు, విలాసాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. "ఏమి మిలియనీరో సారు. కొడుకు కాలేజీ చదువుకీ, బిడ్డ పెండ్లికీ, బారియ రోగాలకీ పాతికవేలు అప్పు పడిన. ఎంత చెట్టుకి అంత గాలన్నట్టు. మా తండల జనం నాలా ఈ రోగాల బారినపడి అప్పులు పాలవకుండా బతుకు నెట్టుకొచ్చిన్రు. నేను మాత్రం అయినకాడికి ఆ ఇల్లు కుదవబెట్టి మన కాలనీలో తేలిన. తండల ఉన్నప్పుడు గంజో గటకో తాగి బతకబడితిమి. ఇక్కడ కంపెనీ లెవెలు మెయింటెయిను జేయను ఫ్యాన్లు, టీవీలూ, గ్యాసు పొయ్యిలు, కాన్వెంటు చదువులు, కట్నాలు, మోపెడ్లు, అప్పులు," సనా ఇంకా ఆ గుమ్మంలో నిలబడి విస్మయం నిండిన గొంతుతో మాట్లాడుతూనే ఉన్నాడు. అని కథను పాత్ర ద్వారా ఈ కథలో తెలుస్తుంది. పరిశ్రమలు రావడం వల్ల తన కొత్త కొత్త రోగాలు రావడం మొదలయ్యాయి కానీ రోగాలు నయం చేసే ఎటువంటి వైద్య సదుపాయాలు లేక పోయాయి.

**ఉపయోగించుకున్న పుస్తకాలు :**

1. ప్రాథమిక ఆధారం : టైటానిక్ - సురేష్
2. ద్వితీయ ఆధార గ్రంథం : *భారత రాజ్యాంగం.* (అనువాద వ్యాఖ్యాత సత్యనారాయణ, పెండ్యాల.) విజయవాడ: సుప్రీం లా హౌస్, 2019.

★★★




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

**Vol. 19 - Issue. 9 (1) - September 2022 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**



**EDITORIAL BOARD**

*Chief Editor*
**Dr. PITTA SANTHI**
***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,***
**C/o. Dr. Busi Venkataswamy**
Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

**ADVISORY COMMITTEE**

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
HOD, Dept. of Telugu,
Hyderabad Central University, Hyderabad, Telangana.
7. **Prof. T. Ramaprasad Reddy**
Dean- Faculty of Education & Faculty of Arts,
Yogi Vemana University Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swaruparani**
Principal,
St Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

**ASSOCIATE EDITORS**

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Associate Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
HOD, Dept. of Telugu
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | సహృదయ సాహితీవేత్త ఆచార్య బన్న అయిలయ్య | - ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు | 6 |
| 2. | డా॥. ఆర్.కె. నారాయణ్ నా రోజుల్లో | - డా॥. నందమూరి లక్ష్మీపార్వతి | 11 |
| 3. | తెలంగాణ కథా సాహిత్యం - జాతశ్రీ కుల వృత్తుల కథలు | - ఆలకుంట్ల యాదయ్య | 14 |
| 4. | వట్టికోట ఆళ్వారుస్వామి ప్రజల మనిషి ఇతివృత్తం- పాత్రల స్వభావం | - భీమరాం దిలీప్‌చంద్ర | 20 |
| 5. | విద్యారణ విజయం (నాటకం) - సామాజికాంశాల పరిశీలన | - డా॥. సి. నర్సింహులు | 26 |
| 6. | పాటకు పట్టం కట్టిన దేవులపల్లి | - డా॥. ఆగపాటి రాజ్‌కుమార్ | 30 |
| 7. | దళిత సంచార కులాల సాహిత్యం | - డా॥. గోపని చంద్రయ్య | 33 |
| 8. | NEP 2020 : భారతీయ విద్యా పరివర్తనలో ముందడుగు? | - డా॥. R.S.S. నెహ్రూ | 38 |
| 9. | భవన నిర్మాణ రంగంలో ప్రీ - లాంచ్ ఆఫర్స్ (Pre-launch Offers) చట్ట సమ్మతమేనా? | - డా॥. పి.వి.కె.యస్. రామారావు | 45 |
| 10. | గోండుల సంప్రదాయ వృత్తి గాయకులు, సంగీత విద్వాంసులు పర్ధాన్ గిరిజనులు | - డా॥. సకినాల పోలు | 47 |
| 11. | మల్లవరపు జాన్ జీవన రేఖలు | - గిడ్డమ్మ | 53 |
| 12. | జానపద కళారూపం ఒగ్గుకథ | - ఇస్లావత్ రమేష్ | 59 |
| 13. | జైన వాఙ్మయం - కథా సాహిత్యం | - డా॥. ఆర్. కుసుమ కుమారి | 63 |
| 14. | రాయలసీమ రచయిత్రుల కథల్లోని ఇతివృత్త వైవిధ్యం | - కోడూరు జయప్రకాష్ | 68 |
| 15. | కథాసాహితి కథల సంకలనాలు-కులవివక్ష కథాంశాల పరిశీలన (2008 నుండి 2019 వరకు) | - లెంక సత్యనారాయణ | 73 |
| 16. | జయంతి ప్రకాశ శర్మ కథలు-కుటుంబం, మానవతా విలువలు | - మొండి స్వామి | 79 |
| 17. | షేక్స్పియర్ రచనల్లో భాష - సృజనాత్మకత పరిశీలన : భాష మరియు సృజనాత్మకత | - మురళీ. బాసా | 85 |
| 18. | ప్రపంచీకరణ - కరువు | - డా॥. వి. శాంతిలక్ష్మి | 91 |
| 19. | ప్రబంధ చిలుకల ప్రాశస్త్యం | - శ్రీగాకోళపు సత్యభగవాన్ & | 93 |
| 20. | తెలంగాణ నవలలు - కులవృత్తుల ప్రస్తావన | - సుధామల్ల స్రవంతి | 99 |
| 21. | "ఉత్తరాంధ్ర గిరిజనుల ఆరాధ్యదైవం మోదుకొండమ్మ వైశిష్ట్యం" | - డా॥. పెండ్యాల లావణ్య & - డా॥. బూసి వెంకటస్వామి | 106 |
| 22. | Digital Education : Vision, Perspectives and Problems in Changing Paradigms of NEP- 2020 | - Akash Kumar | 111 |

| | | | |
|---|---|---|---|
| 23. | Problems of Geography Teaching in Indian Schools : Some Reflections | - Bidhan Gantait | 118 |
| 24. | Ruler and Poets : Literary Politics | - Venkata Ramaiah Gampa | 126 |
| 25. | One nation one election implementation – Issues and Challenges | - Dr. A. Shankar | 132 |
| 26. | Vamana Purana on Food, Shelter and Cloth | - Dr. Asa Devi. G | 141 |
| 27. | Problems Faced by Higher Education Teachers in Online Teaching and Evaluation | - Dr. O. Kasinathan & - C. Jerald Mathew | 145 |
| 28. | English Language Teachers' Attitude towards the Use of English as a Medium of Instruction in Tripura | - Srirupa Poddar | 149 |
| 29. | Rajaji's Formula and Partition of India | - Dr. G. Ssthiya Devi | 155 |
| 30. | The Guiding Principles of Right to Education Act in Andhra Pradesh | - B. Nagarathnam Reddy & - Dr. A.V.N. Reddy | 159 |

# Ruler and Poets : Literary Politics

## (Sri Krishnadevarayalu, Nandi Thimmana, Tenali Ramakrishna Kavi)

*- Venkata Ramaiah Gampa*

*Sri Krishna Deva Raya* and the BhuvanaVijayam, the literary court set up and patronized by him occupy a place of eminence in the history of the Telugu literature. That it continues to be performed and relishedas ever even by illiterates speaks volumes of its immense popularity among the Telugu-speaking people. The denizens of the world of literature are quite familiar with the BhuvanaVijayamand its founder *Sri Krishna Deva Raya*, fondly remembered as the Andhra Bhoja. There has been a lot of discussion, review and critique of the great emperor as much as the eight poets called AshtaDiggajas, who adored his court, the BhuvanaVijayam, and their writings.

The usual tendency is that once a person is admired and acknowledged as an icon, everything about him tends to be glorified, and the darker side, if any, would be conveniently overlooked.It would be taboo to attempt an objective analysis of someone who is already a legend and any such attempt undoubtedly would become an object of harsh trolling. Every human is bound to be a mix of good and bad and the normal share of human wickedness is, of course, inevitable. In spite of it, the label that is ultimately attached to a man customarily depends on the shade that is predominant. Both fame and notoriety ensure a place in history but the way the world celebratesthem would be notably different.At this juncture, it may be noted that the fifth centenary commemorating ruler, poet and patron *Sri Krishna Deva Raya*'s birth is celebrated with great enthusiasm by the Telugu-speaking people as well as several other sections.

We need to consider why we celebrate the fifth birth centenary celebration of a ruler of the medieval period with so much pomp. Is it that we consider him just as a great ruler and celebrate the glory of his reign? Or it is that we take into account his yeomanry service to the realm of the Telugu literature? Or is it a tribute to his multifaceted personality as a beloved ruler as well as a poet and a patron of literature?

If we think of *Sri Krishna Deva Raya* merely as an able and successful political figure, there are numerous other rulers who are quite as effective,but it is obvious that what captures our imagination more is the indelible impression they left on the landscapeof literature. *Chola* emperor *Raja Raja Narendra*, in spite of his limited fame as a ruler, is still remembered by the Telugu people for his invaluable role as the prime sponsor of the birth of the Telugu version of the great epic *Maha Bharata*.Much on the same lines, *Sri Krishna Deva Raya*'s significance far transcends the boundaries of the political sphere and he conjures up for us the image of a colossal literary figure and that is the emotion inspiring the grandeur of the ongoing celebrations. What *Sri Krishna Deva Raya* did to the Telugu language and its poets is undoubtedly priceless so much so that it is not an exaggeration to say that he has in effect immortalized himself to be com-

memorated not only by the Telugu people but several other sections of all lovers of literature.It is worth noting at this juncture that the fifth centenary of his birth is celebrated in several places across the nation.

It is very fitting that we remember another amazing persona also in this contextnamely *Timmarusu*, *Sri Krishna Deva Raya*'s prime minister, and the literary court of eminence called the BHUVANA VIJAYAM is indispensable with these two names. This is the court that has left *Sri Krishna Deva Raya*'s footprints on the sands of time forever. It is common knowledge that the idea of the court was to promote and nurture literary activity. If we raise the question why he set up this court, the simple answer, of course, would seem to be his immense love for language and literature. But there is the need to probe a little further and examine whether there were some more factors that went behind setting up the BHUVANA VIJAYAM apart from his taste for literature, what role *Timmarusu*played in it and if he did, how far his role has been duly recognized and acknowledged in the course of history, whether his effort is commemorated and honoured adequately during the current celebrations, how the assembly of the eight poets called the ASHTA DIGGAJAS came about and who was instrumental in putting it together.

As we go about examining the factors that went into making the BhuvanaVijayam, it would be helpful to first familiarize ourselves with the literary conditions prevailing at the time. Being devoted to literary endeavour full-time was never a cakewalk and right from Nannaya, the first literary figure of eminence in the history of Telugu literature, to AshtaDiggajas, every poet had a lot of struggle to go through before he could create a noteworthy identity for himself. Each of them would approach the patron and establish their unique literary abilities and went on to produce great literary works. More often than not, the rulers looked upon these poets as a liability and they would often be reluctant to extend their support to any more than just one or two. From *Raja Raja Narendra* to the rulers of *Vijaya Nagara*, we hardly see the instance of a king having more than one court poet at a time. But in the case of *Sri Krishna Deva Raya*, it is remarkable that he not only chose, very liberally, to support eight poets simultaneously but also set up a court called the BhuvanaVijayamthat was dedicated exclusively to literary endeavour. We would do well to contemplate what possibly influenced *Sri Krishna Deva Raya*'s outlook in this direction.

It goes without saying that every milestone in the history of literature is influenced profoundly by the contemporary political as well as socio-economic realities. With this understanding, we need to take a look at the conditions that prevailed prior to *Sri Krishna Deva Raya*'s ascent to the throne.

The period following the fall of the *Kakatiya*Empire in particular witnessed the rise of numerous small kingdoms. The dynasties of *Velamas*, *Reddys*, *Vijaya Nagara* kings and the *Padma Nayakas*controlled different territories. Though they had the common point that all of them worked for the uplift and restoration of the glory of the *Hindu* religion, they lacked mutual harmony and wars were common and frequent. In such a scenario, it stands to logic to be convinced that the same hatred

must invariably have been shared by the court poets of those rulers too. Examples of such hatred may be found even in the ancient times. Holding competitive events to assess and reward poets was also a common practice. An interesting episode of this kind as per the records of history relates to *Tikkana* who, in the wake of the defeat of his patron*Manuma Siddhi*, approaches *Kakatiya* emperor *Ganapati Deva*, overpowers the poets in the latter's court thus managing to impress him with his poetic genius and eventually helps restore *Manuma Siddhi*'s lost power. In other words, it was an instance of a literary war between *Tikkana* and *Ganapati Deva*'s court poets in which *Tikkana*unequivocally emerged the victor. This phenomenon of what may be called literary hostility seems to have continued into the medieval and modern periods as well.

Apparently, such hostility reached a formidable peak during the 15th and the 16th centuries. The debate between *Srinatha* and *Dindima Bhattu*is a very interesting example of competitive events between literary giants. We come across several characters in history with the same name but the *Dindima Bhattu* in question here was the one with the title *Saarvabhouma*who was also the grandson of *Hari Hara Raya II* and was in the court of *Deva Raya II*. The poem quoted hereunder establishes the character and intensity of poetic rivalry.The poem which appears in *Srinatha*'skashi khanda, meaning "Is it possible to sleep well, to enjoy sex or food or other luxuries and comforts when you know there is a rival who is as good as you?", reflects *Srinatha*'s mindset according to critics. It is natural for anyone who considers himself the best in his domain to become sleepless if he comes across someone who is equally competent and the poet is not an exception either in this regard. *Srinatha* must have experienced the same and he echoed his state of mind in the above poem.

During *Srinatha*'s time, the Kannada kingdom was under the rule of *Deva Raya II* and the former was the head of education under *Pedakomati Vema Reddy*. In his visit to *Vidya Nagara*, as he was asked about where he hailed from, *Srinatha* responded througha poem sings the glory of the kingdom of *Kondaveedu* that *Srinatha* hailed from. To be objective, it would have sufficed even if he answered it straight in a word but that he chose to make out of it an opportunity to praise his land makes the poet's attitude and objectives clear. Further, it establishes the scale of the feelings of rivalry that existed then. And it was in this spiteful atmosphere that the Vijaya Nagara Empire under Deva Raya II scaled the heights not only of economic prosperity but also of literary accomplishment. And it was in the same bitter environment that *Srinatha* beat *Dindima Bhattu* in a literary debate. The empire saw remarkable political stability and rapid territorial expansion during the reign of *Saluva* and *Tuluva* dynasties. During*Sri Krishna Deva Raya*'s reign, most part of Andhra Pradesh was under his control. Formidable military power combined with unwavering economic self-sufficiency added to the strength of the empire. It was capable not only of protecting itself but also of deliberate expansion. But that was not enough. It was also crucial to have unbeatable literary strength to take on the challenges likely to be offered by those from other parts of the

country. This presents to us a key dimension of *Sri Krishna Deva Raya*'s personality. With his military might, he could easily overpower physical aggressions on his territory and people, but to face a literary challenge, it would take a mighty scholar. A war is war be it literary or physical and *Sri Krishna Deva Raya* was not the kind of person to accept an occasional defeat as an option, which is typical of the community of rulers in general. Portraying *Sri Krishna Deva Raya*'s personality, an excerpt from the book *Sri Krishna Deva Raya Charitramu*by *Vishnubhotla Suryanarayana Rao* reads, "It was noted by historian Paes that *Sri Krishna Deva Raya* was an irritable person. His anger was terrifying when he did get angry. Being a ruler, there was in him as much pride as elegance. Both friends and foes would conduct themselves with utmost obedience in the presence of the great king. It is without doubt that he is vane. When *Adil Shah*, following his defeat, sent an ambassador to make peace, the way *Sri Krishna Deva Raya* treated the ambassador with contempt and laid down conditions demanding that *Adil Shah* kiss his feet reflects an attitude of tyranny and conceit." It points to the fact that he would not tolerate a loss of any kind to an enemy. Even *Timmarusu* who is considered the king's mentor would often go by the latter's word. That apart, the king had a taste for literature right from his childhood. So did *Timmarusu* too. That influence was evident on the king. He must have grown up listening to the account of his ancestors' service to literature and incidents of poets from other regions overwhelming their own poets. *Timmarusu* was equally aware of all these things.

In these circumstances, as *Timmarusu* longed for his king's victory in every realm, he had a brainchild and that is what we call the *BhuvanaVijayam*. *Timmarusu* was adept at war strategies and maneuvers. *Sri Krishna Deva Raya*'s predecessors like *Saluva Narasimha*, *Tuluva Narasa Nayaka* and *Veera Narasimha Deva Raya* all had held *Timmarusu* in great respect and assiduously followed his advice. With regard to wartime decisions in particular, *Timmarusu* was considered an authority. Much in the same way, the birth of the *BhuvanaVijayam*was meant to ensure victory in literary wars. It was upon *Timmarusu*'s suggestion that *Sri Krishna Deva Raya* set up the court of poets. He identified and assembled even poets from other regions who would be able to take on any outside literary challenge. Several poets found a place in the court by way of *Timmarusu*'s reference. He was thus an inalienable part of the constitution of the court. Besides, he was well versed not only with Sanskrit and Telugu but also Kannada and Parsi. He had authored a commentary on the Sanskrit work *Bala Bharata* by *Agastyeshwara*. This intellectual capability endeared him to a number of scholars and poets who, in turn, were referred to the king. It was through such recommendation by him that renowned poets like *Allasani Peddana*, *Nandi Timmana*, *Tenali Ramakrishna* and *Madaya Gari Mallana* found a place in *Sri Krishna Deva Raya*'s court.

Both *Allasani Peddana* and *Nandi Timmana*, apart from their distinction as illustrious poets, also served as heads of provinces for a while before they were introduced to the king. *Allasani Peddana* was known to *Sri*

*Krishna Deva Raya* even before his coronation.

*Tenali Ramakrishna* was initially a follower of the *Shaiva* faith and dedicated one of his early works to *Ooradevayya*, a minister under *Gopa Mantri*in the *Kondaveedu*court. He was liked by the minster and was introduced to his master *Gopa Mantri*, who happened to be *Timmarusu*'s maternal uncle and that is how *Tenali Ramakrishna* gained access to *Sri Krishna Deva Raya*'s court. He earned a very special face in the court and it is needless to mention how popular he is to this day.

*Timmarusu*'s nephews *Gopana Mantri* and *Appana Mantri* who were appointed by *Sri Krishna Deva Raya* in charge of *Kondaveedu* and *Vinukonda* territories were also instrumental in introducing poets of eminence to the *Vijaya Nagara* court. *Madaya Gari Mallana*had beenthe court poet of *Appana Mantri* before he became a part of the *BhuvanaVijayam*and his work *Raja Shekhara Charitra* was dedicated to *Appana Mantri*.

Legend has it that the poets who attended *Sri Krishna Deva Raya*'s *Parishads*were assessed and rewarded as per the king's discretion. Some of them would eventually win a place in the *BhuvanaVijayam*. Evidently, a great number of poets who heard of the king's love for literature tried their luck seeking royal patronage and not everyone would succeed. Poets desperately competed for a place in *Sri Krishna Deva Raya*'s court and that is understandable considering the wealth amassed in the royal treasure. The book *Rayala Naati Rasikataa Jeevanamu* by *Puttaparthi Narayanacharya* estimates the wealth in *Sri Krishna Deva Raya*'s treasury to the tune of 99 crores 56 lakhs in currency, jewelry worth 4 crores and gems worth 6 crores 56 lakhs. After putting aside 60 lakhs for charity and grants to temples and monasteries, there was a net surplus of 10 crores 24 lakhs. It is therefore justified a poet would leave no stone unturned to gain entry in the royal court. Poets like *Kamsali Bhadrayya*, *Pidumarthi Somanatha*, *Pidumarti Basava Kavi*, *Vellanki Tata Botlu*, *Vennelaganti Soorana* and *Kota Siva Ramayya* are named contemporaries of *Sri Krishna Deva Raya* though there is no evidence to substantiate that they were a part of the king's court.

It may hence be established how *Timmarusu* played a vital role in the constitution of the *BhuvanaVijayam*which is responsible for *Sri Krishna Deva Raya*'s timeless fame as such. While we are full of appreciation for the great king's services in the field of Telugu literature, the part played by *Timmarusu* cannot be underrated. However, it is saddening to note that *Timmarusu*'s name hardly found a mention during the fifth centenary celebrations. Historians, literary experts as well as literary lovers somehow forgot the great minister and scholar who deserves to be honoured for ages across history was lost somewhere in the pages of history. An article mentioning how *Timmarusu* was overlooked during the celebrations was featured in the *Andhra Bhoomi* daily dated 6 August 2010. It is a dire need of the hour that scholars of history and literature take a relook at these issues from a realistic perspective.

**Bibliography :**

1. Narayanacharya, Puttaparthi. Rayala Naati Rasikataa Jeevanamu. Kadapa: Vidyodaya Publications, 1957.
2. Veeranjaneyulu, Avancha. Tikkana Nirvachanottara Ramayana Samalochanamu. Anantpur. 1988.
3. Subba Rao, Konda. Panduranga Mahatmyamu – Rachana Soundaryamu. Guntur. 1994.
4. Suryanarayana Rao, Vishnubhotla. Sri Krishna Deva Raya Charitramu. Chennapuri: Vaavilla Rama Shaastrulu and Sons, 1951.
5. Andhra Bhoomi Telugu daily district edition. 6 August 2010.

★★★



మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

**Vol. 19 - Issue 8 (2) - August 2022 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**

**EDITORIAL BOARD**

*Chief Editor*
**Dr. PITTA SANTHI**
***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,***
**C/o. Dr. Busi Venkataswamy**
Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

**ADVISORY COMMITTEE**

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
HOD, Dept. of Telugu,
Hyderabad Central University, Hyderabad, Telangana.

**ASSOCIATE EDITORS**

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Associate Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
HOD, Dept. of Telugu
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Prof. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Narayanapuram.

15. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
Govt. Arts College, Rajahmundry.

16. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Potti Sriramulu University, Bommuru.

17. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

18. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

19. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

20. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

21. **Dr. M. Prasad,** M.A., M.A. (San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

22. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

**LEGALADVISER**

**Dr. A. GURAVAIAH**, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

BHAVAVEENA
Vol. 19, Issue. 8(2), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | జూపాక సుభద్ర కథల్లో ఇతివృత్త వైవిధ్యం | - యం. మల్లమ్మ | 6 |
| 2. | పాత్ర సృజన ప్రకరణ ప్రబంధ వక్రతల పద్ధతి | - ఆచార్య బూదాటి వేంకటేశ్వర్లు | 10 |
| 3. | కాళీపట్నం రామారావు 'యజ్ఞం' కథ:ఆధునికత - హక్కుల చర్చ | - డా॥. వెంకట రామయ్య గంపా | 15 |
| 4. | రారా కథలు - సమాజ జీవిత చిత్రణ | - టి. హజరతయ్య | 21 |
| 5. | సంఘ సంస్కరణవాది మన వేమన | - డా॥. పల్లా కృష్ణ | 24 |
| 6. | పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి - ప్రపంచీకరణ వ్యవస్థ దాకా... | - డా॥. వి. శాంతిలక్ష్మి | 28 |
| 7. | అన్నమాచార్యుల అభ్యదయ భావం | - డా॥. నాయని మల్లికార్జున | 32 |
| 8. | తెలుగు విశ్వవిద్యాలయం సాహితీ పురస్కార నవలలు - కుటుంబ జీవన చిత్రణ | - డా॥. లింగాల మంగమ్మ | 35 |
| 9. | మానవత్వ ప్రబోధంలో నాటకాల పాత్ర | - డా॥. జె.వి.చలపతిరావు | 44 |
| 10. | జీవనగీత - ఒక పరిశీలన | - డా॥. ఆగపాటి రాజ్‌కుమార్ | 48 |
| 11. | జోగులాంబ గద్వాల్ జిల్లా క్షేత్ర సాహిత్యం | - సి. శ్రీనివాసులు | 55 |
| 12. | కె.విశ్వనాథ్ శంకరాభరణం చిత్రంలో చంద్రమోహన్ పాత్ర - నటనా వైదుష్యం | - జి. శ్రీదేవి | 62 |
| 13. | నేటితరానికి నడత నేర్పించే నాటితరం మహానుభావుల 'మహాత్మ పంచకం' | - డా॥. ఎం. హరికృష్ణ & - బియ్యం మల్లీశ్వరి | 65 |
| 14. | గిరిజన నవలలో స్త్రీల ఆర్థిక సమస్యలు | - ఆలకుంట్ల యాదయ్య | 71 |
| 15. | ఎమ్.సి. మేరికోమ్ బాల్యం అభేద్యం - ఆత్మకథ | - డా॥. నందమూరి లక్ష్మీపార్వతి | 77 |
| 16. | వి. ఆర్. విద్యార్థి రచనల్లో సామాజిక స్పృహ | - గడ్డిమీ మల్లేశం | 80 |
| 17. | తెలంగాణ కథా ప్రక్రియ - కె.వి.నరేందర్ కథల్లో వైవిధ్యం | - జి. కృష్ణవేణి | 85 |
| 18. | అంతరంగ ప్రవృత్తి చిత్రీకరణ | - ఆచార్య అయ్యగారి సీతారత్నం | 91 |
| 19. | Political Geste of Women in Contemporary Tamilnadu - A Historical Study | - Mrs. P.Dhanakarthikai & - Dr. T. Asokan | 94 |
| 20. | Social Management Framework of Legal Education in India | - Pooja Ashar & - Sony Kunjappan | 100 |
| 21. | Community and Social Stratuminramad Townlets | - Dr. G. Sathiya Devi | 108 |
| 22. | Untouchable Song | - Dr. M. Koteswar Rao | 112 |

| | | | |
|---|---|---|---|
| 23. | Financial Inclusion throughself Help Groups (SHGS) - A Case Study in Jharsuguda District of Odisha | - Swati Agrawal & - Dr. Prabhati Panda | 115 |
| 24. | Telugu - language tech - assisted learning | - Dr. R. S. S. Nehru | 127 |
| 25. | Sustainbale Developments of Irula's Snake Catchers' Industrial Cooperative Society in Tamil Nadu : Present Issues and Challenges | - Dr. Gughan Babu Azhageshan & - Mrs. Girija Gughan | 132 |
| 26. | Early Attempts at the Re-creation of the Greek Form of Drama in English: A Study of John Milton's Samson Agonistes and Matthew Arnold's Merope | - Jaishree Shanker | 143 |
| 27. | Three Billers of Modern Dalits History in Colonial South India | - Jeyendra Selvam R & - Dr. Y.Srinivasa Rao | 150 |
| 28. | Nomophobia:A Rising Concern for Digital Natives in New Normal | - Debarati Dhar & - Ravi Kant | 158 |
| 29. | Social Victimisation to Political Victory:Contextualising and Consolidating Dalit Identity (and) Politics in Bama's Vanmam : Vendetta | - Dr. Siva Nagaiah Bolleddu | 167 |

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(2), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# కాళీపట్నం రామారావు 'యజ్ఞం' కథ : ఆధునికత - హక్కుల చర్చ

- డా॥. వెంకట రామయ్య గంపా

తెలుగు సాహిత్య పాఠకులకు పరిచయం అక్కర్లేని పేరు కాళీపట్నం రామారావు అయితే, అత్యంత చర్చనీయ మైన కథ యజ్ఞం. ఈ కథ పాఠకులు, విమర్శకుల మనస్సులపై చెరగని ముద్ర వేసింది. కాళీపట్నం రామారావు మార్క్సిస్టు ఆలోచనా విధానాన్ని ఆకళింపు చేసుకొని అణగారిన వర్గాలపై పెత్తన వ్యవస్థ వైఖరిని, సమాజంలో ఉన్న అనాగరిక చర్యను వెలికి తీయడానికి యజ్ఞం కథను రాసినట్లు కనిపిస్తుంది. అభివృద్ధి, ఆధునికత అనే పేరుతో కొంతమంది చేస్తున్న దోపిడీ వలన సామాన్యులు తమ భూమి హక్కులను, వారి అస్తిత్వాలను పణంగా పెట్టాల్సిన పరిస్థితి వ్యవస్థ కల్పించిన తీరు యజ్ఞం కథలో కనిపిస్తుంది. ఈ కథలో ప్రధాన సమస్య భూమిపై పెత్తందారుల అధికార దుర్వినియోగం, సామాన్యుల హక్కులను హరించడం. కొన్ని వర్గాలు ఎలా (అక్రమ మార్గంలో) సంపాదించాయో, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అభివృద్ధికి కోసం సూచించిన పంచవర్ష ప్రణాళికలు క్రియాత్మక అమలులో ఏ విధంగా వైఫల్యం చెందాయో ఈ కథలో కనిపిస్తుంది. ఈ కథ రాసి ఐదు దశాబ్దాలు దాటినప్పటికీ అది లేవనెత్తిన హక్కుల సమస్యలు ప్రస్తుత సందర్భాలకు ఉప యోగపడతాయి.

## ఆధునికతను అర్థం చేసుకోవడం :

ఆధునికత దేశంలోకి రెండు శతాబ్దాలకు పైగా విస్తరించి, మానవ సామాజిక జీవితంలోని వివిధ దశలను విపులంగా చర్చించింది. ఆధునికత అనేది వ్యక్తి యొక్క స్వేచ్ఛపై నమ్మకం - అనేక మంది ఆలోచనాపరులు ఊహించినట్లుగా సాధారణమైనది మరియు సహజ మైనది, ప్రపంచంపై ఉన్న అవగాహనతో తర్కించే తత్వాన్ని జత చేయబడింది. పారిశ్రామిక శక్తులు ఈ ప్రక్రియలో ఆధిపత్యం చెలాయిస్తూనే ఉన్నాయి. పట్టణీకరణ అంటే గ్రామీణ జీవితాన్ని దుర్భరం చేయడం కాదు. పట్టణ జీవితాన్ని గ్రామీణ ప్రాంతాలకు వ్యాప్తి చేసి ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేలా కృషి చేయడం, పాత నగరాలు మెట్రోపాలిటన్ ప్రాంతంగా అభివృద్ధి చెంది ఆ ఫలాలను తక్కిన వారికి అందించడం. లక్షల మంది ప్రజలు ఉన్న ఒక పెద్ద నగరం, సామా జికంగా మరియు ఆర్థికంగా చుట్టుపక్కల సమాజంతో కలిసి ఉంటుంది. మెట్రోపాలిటన్ ప్రాంతాలు ఇతర పెద్ద పట్టణ సముదాయాలతో విలీనం అవుతాయి. పారిశ్రామికీ కరణ ద్వారా వ్యవస్థలో ఉత్తమ జీవన వ్యవస్థ ఏర్పడు తుందని భావిస్తారు. ఇది సాధారణంగా ఆధునికతలో పైకి కనిపించే అంశం. కానీ ఫలితాలు వాస్తవంలో భిన్నంగా ఉన్నాయి. ఆధునికత ఉత్పత్తి సాధనాలన్నిటినీ త్వరిత గతిన మెరుగుపరచడం ద్వారా, కమ్యూనికేషన్ల ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వారిని దేశీయ పద్ధతులను పాటిస్తున్న వారిని అనాగరికులుగా ముద్ర వేస్తుంది. నాగరికత పేరుతో తమ వస్తువులను ఉప యోగించుకునేలా ఆధునికత తయారుచేస్తుంది

'యజ్ఞం' కథలో మనం చూసినట్లుగా, ఆధునికీకరణ ఫలితంగా భూస్వాములు, షావుకారులు మరీ ముఖ్యంగా వ్యవసాయ రంగంలో అట్టడుగు స్థాయిలో పనిచేసే ప్రజల జీవితాలను ఎలా ప్రభావితం చేశారో చూడవచ్చు. ఆధు నికత ఫలితంగా గ్రామీణ జీవితంలో వివిధ ఆర్థిక విధానా లలో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. ఆధునికత వారిని తాకడానికి ముందు సాంప్రదాయ సమాజం,

చాలా పరిమితమైన సాంకేతిక పరిజ్ఞానం, స్థిరమైన సమాజాన్ని కలిగి ఉంది. ఇది తరువాత బాహ్య ప్రభావం వలన సహజత్వాన్ని కోల్పోయింది. ముఖ్యంగా వ్యవసాయ రంగం వాణిజ్య దోపిడీకి గురైంది. ఆధునికీకరణ వలన భూస్వాముల జీవితంలో ఆర్థికంగా మార్పు వచ్చి సామాజిక, రాజకీయంగా ఉన్నత స్థాయికి చేరారు. పారిశ్రామిక మరియు వాణిజ్య రంగంలో విస్తృతమైన పెట్టుబడి పెట్టారు. భూస్వాములు పెట్టుబడిదారులుగా, ఆధునిక సంస్థల అధిపతులుగా మారారు. వాణిజ్యంలో ప్రయోజనాలను పొంది పరోక్షంగా సామాన్యులను దోపిడీ చేయడం ప్రారంభించారు. ఈ విషయాన్ని అర్థం చేసుకోవడానికి సామాన్యులకు చాలా సమయం పట్టింది. ఈ సమయంలో జరగాల్సిన నష్టం జరిగిపోయింది. "పండిన పంటంతా కాఉవందుల గోదాలకెళ్లాల. ఎల్లకుండా కూలోడు అడ్డు తగులుతున్నాడు. ఎనకట్రోజుల్లో అయితే తన్ని సేయించుకునీవారు. ఇప్పటి రోజుల్లో ఆ పప్పులు డకవు. కూలోడి అడ్డు వొదిలించుకోవాలంటే మిసీన్లు కావాలి. మిసీన్లు తేవాలంటే యెలట్రిసిటీ, రోడ్లు కావాలి. అంతేకాదు, సదువుకున్న కూలోళ్లు కావాల.. అందుకనే యీ యిస్కూళుబీ అందుకనే యీ రోడ్లూ, యీ యెలట్రిసిటీ, ఇయన్నీ మన కోసవే అనుకోవడం బుద్ధి తక్కువ. నీల్లు తోడానికటి మిసీన్లొచ్చేసినాయనే గుంజుకు పోతున్నారు. రేప్పొద్దున దున్నడానికి, ఊడుపులకు, గొప్పులకు, కోతలకు కూడా మిసేన్న రాబోతున్నాయి. అప్పుడు సూసుకోండి తడాఖా అన్నాడు" అని కథలో పాత్ర చేత రచయిత చెప్పిస్తాడు. సామాన్యులకు ఉన్న పరిమిత జ్ఞానం వలన ఆధునికతను తమకు అనుకూలంగా మలుచుకోలేకపోతున్నారు. కానీ అందుకు భిన్నంగా భూస్వాములు తమకు ఉన్న అవగాహనతో, పలుకుబడితో, ఆర్థిక బలంతో సమాజంలో పరోక్షంగా ఇతరులను దోచుకుంటున్నారు. గతంలో భూస్వాములు బలహీన వర్గాల పైన ప్రత్యక్షంగా పెత్తనం చేసేవారు. కానీ స్వాతంత్రం తరువాత చట్టాల్లో ఉన్నటువంటి సమస్యల దృష్ట్యా ప్రత్యక్షంగా బలహీనవర్గాల పైన పెత్తనం చెలాయించకుండా తమకు అనుకూలమైన పద్ధతులలో వారి హక్కులను తమ గుప్పిట్లో పెట్టుకుంటున్నారు.

### యజ్ఞం కథ : ఆధునికత సాంస్కృతిక సిద్ధాంతం - హక్కులు

ఆధునికతకు రెండు ముఖాలు ఉన్నాయని పలువురు విమర్శకులు ఇప్పటికే తెలిపి వున్నారు. మొదటిది ప్రకాశవంతమైనది. ఇది ముందు చూపుతో ఉంటుంది, అదే సమయంలో రెండవ ముఖం ఆధునికత యొక్క చీకటి కోణాన్ని మనకు చూపిస్తుంది, ఆధునికతతో ఉన్నత స్థాయిలో తీసుకురాబడే కొత్త సామాజిక సమస్యలను తెలుపుతుంది. భూస్వామ్య వ్యవస్థలో, ప్రజలు శారీరక బలం ద్వారా ఆధిపత్యం చెలాయించేవారు, కాని ఆధునికతలో ప్రతిదీ కుల/వర్గ వ్యవస్థ ప్రభావంతో నిశ్శబ్దంగా జరుగుతుంది. సమాజం పట్ల ఎలాంటి దురభిప్రాయం లేకుండా ఆధునికతను పెంపొందించడానికి ప్రభుత్వం ప్రయత్నించింది.

అప్పల్రాముడు విలపించినప్పుడు ఆధునికతకు సంబంధించి యజ్ఞం' కథలోని అంశాలను చూపించారు. 'మేము మా ఉత్పత్తిని అమ్మాలనుకున్నప్పుడు, రేట్లు ఎల్లప్పుడూ తక్కువగా ఉండేవి, కానీ మేము వాటిని కొనాలనుకున్నప్పుడు, ఖర్చులు మనస్సును కదిలించేవి. మోసపోయిన రైతులను మోసగించడానికి వ్యాపారవేత్తలు చాలా ఉపాయాలను ఆశ్రయిస్తారు. మేము అన్యాయాన్ని ప్రశ్నించినప్పుడు, వ్యాపారవేత్తలు అది వర్తక ధర్మంలో భాగమని చెప్పేవారు'. వడ్డీ వ్యాపారులు మరియు ఆర్థిక నిపుణులకు సమానమైన 'వర్తక ధర్మంలో అత్యంత భయంకరమైన భాగం అధికారులూ చేరడం! "బాబయ్యా! పంట ముకాన సావుకారొచ్చీనోడు. ఓ రప్పల్రావుడూ, ఓరసిరిగో! పుట్టీ వీరుశనగల ధర యింతరా అనేవోడు. మాం సిత్తం బాబయ్య అనివాళ్లం. సరుకు వచ్చిది కాబట్టి తరుగింతరా అనీవాడు. సరే బాబయ్యా అనీవాళ్లం. కాలగారం యింతా అనేవాడు. నోరు మూసుకునీవోళ్లం.

నీకింతొస్తది. అవసరమైతే పుచ్చుకొనేవోళ్లం. లేప్పోతే నీకాడే వుణ్ణియ్యయ్యా - అనీవోళ్లం...''

''తరువాత తరవాత ధరలు పడిపోవడం, పెరిగి పోవడం ఆరంభించాయి. ఏరుసెనగలు ఏసి అవి పండితే ఆటి ధర పడిపోయేది. ఆ యాడాది మిరపకాయలు ధర పెరిగిపోయేది. మిరప బాగా పండిన ఏడాది దానికి ధర పలికేది. పొగాకు జయ్ మనీది కాదు. ధరలెప్పుడు పడి ఎప్పుడు లెగిసిపోతాయో తెలిస్తే బావున్ననిపించిది. కాని రైతోడి కెప్పుడూ అవి తెలిసి వచ్చివి కావు''. అప్పుల్రాముడి ఉపన్యాసం వాస్తవానికి నేటికీ వర్తిస్తుంది.

యజ్ఞం కథలో లో ప్రధానమైనవి కుల/వర్గ చక్రం, సాంస్కృతిక అసమానతలు, భూస్వాముల లాభదాయక మైన వర్తకం, సంప్రదాయ పంటల నుండి ప్రమాదకరమైన వ్యాపార పంటలవైపు చూస్తున్న రైతులు, యంత్రాలు పేదల కూలి డబ్బును లాగేసుకోవడం, గ్రామీణ ఉత్పత్తుల అస్థిరమైన ఖర్చులు, పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులు, రైతుల అస్థిరమైన ఆదాయం. ఇవన్నీ రైతుల హక్కులను పరోక్షంగా హరిస్తున్నాయి.

## ఆధునికత : శ్రీరాములు నాయుడు- గ్రామ సమాజం :

''నడి వర్షాకాలం ఎండవేళ ఆ పొలిమేర తాటితోపుల్లో కనిపించే దృశ్యం సుందరమైనదే. మధ్యగా చిక్కని కొబ్బరి చెట్లూ, చిల్లర చెట్ల నీడని ఆ చిన్న గ్రామం. ఆ మీద పచ్చ పచ్చగా, ఎర్ర ఎర్రగా, నల్లగా, తెల్లగా, బూడిద రంగులో మెరక భూములు, తాటి పెండెలూ, మొగలి డొంకలూ వాటికి సరిహద్దురేఖగా వుంటాయి. కింద పచ్చని వరిచేలు. మధ్య అక్కడక్కడా వెండిలా, ఎండలు నిండుగా మెరిసే నిండు నిండు చెరువులు. ఆ కోస్తాలో సుందర పాలెం పలువురు అనాధల నడుమ పచ్చగా బతికే సనాధలా కనిపిస్తుంది''. కథకుడు సుందర పాలెం గురించి వివరించిన వర్ణణ ఇది. గాంధేయవాది అయిన శ్రీరాములు నాయుడు గత 15 సంవత్సరాలలో తన గ్రామమైన సుందరపాలెంను అభివృద్ధి చెందుతున్న ముఖంగా మార్చడానికి అద్భుతమైన చర్యలు తీసు కున్నాడు, అదే సమయంలో విద్యుత్తును కూడా నిర్ధా రిస్తూ ఒక రహదారి, పాఠశాల మరియు ఆసుపత్రిని నిర్మించాడు. గాంధేయవాది యొక్క ఈ అభివృద్ధి చోదక ప్రయత్నాలు 'యజ్ఞం' అని రచయిత పేర్కొన్నాడు, కాని నాయుడు యొక్క ఈ ప్రయత్నాలు క్రమంగా వారి గ్రామమైన సుందరపాలెం యొక్క పురోగతి ప్రక్రియలో ఒక వర్గం ప్రజలు బూడిదగా మారాయని గమనించడం పాఠకులను ఏకకాలంలో తాకుతుంది. ఇది భూస్వాము లకు వరంగా మారింది. ఈ వసతులను సరిగా విని యోగించుకోవడం రాని వర్గం తమకు ఉన్న చిన్నపాటి ఆదాయ వనరులను కోల్పోయారు. అప్పుల్రాముడికి సమస్య వచ్చినప్పుడు పరిష్కరించడానికి శ్రీరాములు నాయుడు ఒక కార్పొరేట్ యజమాని లాగా వ్యవహరించి నట్లు కథలో కనిపిస్తుంది. ''బాబూ లక్షణం నాయుడూ! నేను శ్రీరాములు నాయుడ్ని నెస పెడుతున్నా ననుకోకు. ఆయన ధర్మరాజు. ధర్మరాజులాగానే ఆయన అజాత శత్రువ ఒక వంక న్యాయంకోసం ఎవ్వరూ వూరు విడిచి పోకూడదని కట్టడి చేస్తాడు. ఇంకో వంక న్యాయం చెప్పవలసే వేళకు దాటిపోతాడు. లేకపోతే ఆయనకు గానీ, ఆయన మేనమామలకుగానీ, మంది లేరనా, మార్బలం లేదనా ఒక్కటంటే ఒక్క పూట వచ్చి వెళ్లడానికి ఆయనకు తీరిక చిక్కడం లేదంట''.. ''నీ దెబ్బన్నది తగిలినసోట కనపడదు. నువ్వేంజేసినా సాపకింద నీరులాగ సల్లగ ముంచుతావు'' అని అప్పుల్రాముడు చెబుతారు. ఈ మాటల ద్వారా శ్రీరాములు నాయుడు పైకి కనిపించే స్వభావం, లోపలి మనస్తత్వం రెండూ పూర్తిగా భిన్నం. ఏది ఏమైనప్పటికీ, నాయుడు గ్రామాన్ని గ్రామ దృక్కోణం నుండి మాత్రమే చూడకుండా ఆధునికత దృక్పథం నుండి అణగారిన వర్గాల వారికి వ్యతిరేక దిశలో వెళుతున్న విషయాన్ని గమనించే ఉన్నాడు. ''నూతుల చెరువుల ఎగువను, పోతినాయుడు అయిదెకరాలు బంజరు వరకట్టాడు. దానికి పైని ఇంకో అయిదెకరాలు వరకట్టనిది ఉంది. అది కూడా తన పేరనే

ఉందని అతను దబాయిస్తూ ఉంటాడు. అతను అప్లికేషను పెట్టడం అది శాంక్షను కాకపోవడం ఆ కథంతా వేరే వుంది. ఏమైనా అతన్ని ఒప్పించే పూచీ పెద్దలది. మీరధి కట్టేయండి. మీపేర పట్టా అయేటట్టు చూచే పూచీ నాది". శ్రీరాములు నాయుడు కి ఈ విషయాలన్నీ తెలుసు కానీ మౌనం వహించారు. ధనవంతులకు సామాజికంగా ఉన్నత వర్గాల వారికి అవకాశం ఉన్నటువంటి పద్ధతులను పరోక్ష దోపిడిని కథలో తెలియజేశారు రచయిత. ఈ విధానాల వల్ల కొంతమంది భూస్వాములు ధనవంతులుగా మారుతున్నారు. ఆధునికతను తట్టు కోలేనివారు వ్యవస్థలో జీవితాలను కోల్పోయారు. 19వ శతాబ్దం తరువాత పారిశ్రామికీకరణ ఫలితంగా సంప్ర దాయ సంస్కృతుల నుండి బయటకు రావడానికి ప్రయత్నించడం, కొత్త ఆర్థిక వ్యవస్థ, మరియు వస్తువు లను అవలంబించడం మన దేశ గ్రామాల్లో పలు సమస్యలు ఉత్పన్నమయ్యాయి. దేశంలో వ్యవసాయ సంబంధిత వృత్తి చాలా ప్రాథమికమైనది, కానీ పారి శ్రామికీకరణ పట్టణీకరణకు దారితీసి మునుపటి రకమైన జీవనశైలిని మార్చివేసింది. దేశీయంగా ఉన్న సరళమైన జీవనశైలిని సవాలు చేసింది. సామాజిక అసమానతలను రూపుమాపక పోగా కొత్త సమస్యలను లేవనెత్తింది. భూస్వాములు, వ్యాపారస్తులు పారిశ్రామికీకరణ, పట్టణీకరణల వల్ల లబ్దిపొందుతున్నారు. వ్యవసాయ రంగంలో పాశ్చాత్య ఉపకరణాలను ప్రవేశపెట్టడం వల్ల పేదలు, శ్రామికవర్గమంతా నష్టపోయింది. కథలో కూడా, గ్రామంలో రోడ్డు వేయడం వంటి పరిణామాలు కొంత మందికి ప్రయోజనం చేకూర్చాయి, కాని మొదట తమ బండ్లపై రాళ్లను సేకరించి, వారి చేతులతో రహదారిని నిర్మించిన ప్రజలను హింసించాయి. "ఆ దెబ్బతో నా వ్యాపారం దెబ్బ తినేసింది. నాదే అన్న మాటేవిటి - చాలామందిది. దెబ్బతినేసింది. నాది మరీ అధ్వాన్నం!" ప్రతివారు ఆధునికత ఫలితంగా వచ్చిన బాధలను తెలియజేశారు.

ఇక్కడ, గోపన్న బాబు విషయంలో, అతను ఒకప్పుడు విజయవంతమైన మరియు ధనిక వ్యాపారవేత్త, అలాంటప్పుడు ఇన్ని సంవత్సరాలు గ్రామ పురోగతి గురించి అతను ఎందుకు ఆలోచించలేదు? వ్యాపార వేత్తగా ఉన్నప్పుడు, గోపన్న కార్పొరేట్ ప్రపంచంలో ఎందుకు విఫలమయ్యాడు? కనీస మానవ హక్కులకు భరోసా కల్పించి, తరువాత గ్రామంలో కార్పొరేట్ సంస్కృతిని స్థాపించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు వ్యవస్థ కూడా విఫలమైంది. ప్రాథమిక మానవ హక్కులు కూడా పేదలకు అందుబాటులో లేవు, వాటిని ఇతరులు చూశారు.

అప్పలరాముడు 50 ఏళ్ల క్రితం తన తండ్రి నుంచి సేకరించిన భూమిని దశలవారీగా ఎలా కట్టబెట్టాడో, బాధ్యతల ఉచ్చు నుంచి బయటపడేందుకు ఎలా పోరాడుతున్నాడో వివరిస్తాడు. రైతులు నిరంతరం అప్పుల సుడిగుండంలోకి వెళతారు, దాని నుండి వారు బయటకు రాలేరు... తాము మోసపోయామని బాగా తెలిసిన రైతులు వడ్డీ వ్యాపారులపై ఆధారపడతారు... వాణిజ్య పంటలను ప్రవేశపెట్టడంతో మా సంతోషకరమైన రోజులు నాశన మయ్యాయి" అని అతను 1910 ల మంచి పాత రోజు లను గుర్తు చేసుకుంటూ చెప్పాడు.

అప్పలరాముడు ఒక దశలో మనిషి అనే వాడు ఎంత భయంకరంగా రూపాంతరం చెందుతున్నాడో చూసి ఆశ్చర్యపోయాడు. "బాబయ్యా! మంచన్నది సెబ్బరై పోవడం నాకూ సిత్రంగానే వుంది కాని జరిగిందీ జరగ బోయేదీ సూస్తే, ఆల్ని కాదనడ వెలాగో నాకు తెల కండున్నాది." గతంలో మనుషులు చేసిన పనులన్నీ నేడు యంత్రాలతో చేయడం ప్రారంభించారు. దీని ఫలితంగా కూలిపని చేసుకునేవారు వారి జీవనోపాధిని కోల్పోతున్నారు. కృత్రిమ మేధస్సు వంటి తాజా పురోగతి వలన ఎంతోమంది తమ ఉపాధి అవకాశాలను కోల్పో తున్నారు. ఈ సమస్యలకు పరిష్కారాలు చూడటం లేదు.

**ఆధునికత: అప్పుల్రాముడు, సీతారాముడు, వ్యవస్థ**

ఆధునికతను తమకు అనుకూలంగా మార్చుకోవడం చేతకాకపోతే యజ్ఞంలో సమిధలు లాగా మిగిలిపోతారని, అప్పుల్రాముడు, సీతారాముడు వంటి పాత్రలను ఒక ఉదాహరణగా చూపించారు రచయిత. నిజానికి ఆధునికతను ఉపయోగించుకొని తమ హక్కులను చట్టబద్ధంగా పొందడం, అప్పుల్రాముడు, సీతారాముడుల జీవితాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్లే అవకాశం రచయిత యజ్ఞం కథ ద్వారా తెలియజేయవచ్చు.

ఉదాహరణకు కథలో పరిస్థితికి సంబంధించిన ఆచరణాత్మక దృక్పథాన్ని పరిగణనలోకి తీసుకొని, అప్పుల్రాముడు, ముసలయ్య నుండి కొత్త రుణం పొందడానికి బదులుగా గోపన్నబాబుకు తిరిగి చెల్లించడానికి మరేదైనా ప్రత్యామ్నాయాన్ని చూసుకొని ఉండవచ్చు. 'అప్పుల్రాముడంటే వూరి జనంలో మూడొంతులు ముప్పాతిక మందికి సదభిప్రాయం వుంది. మాటకు నిలబడేవాడూ, మర్యాదగా బతకాలను కొనేవాడూ... తగువుల్లో పేదా రోదా అంటే సానుభూతి కలవాడని కొందరికభిమానం' అని కథలో అప్పుల్రాముడి పాత్ర గురించి తెలియజేశారు రచయిత. గ్రామంలో అంత గౌరవం, నమ్మకం ఉన్న వ్యక్తికి ఎవరైనా అప్పు ప్రత్యక్షంగా ఇవ్వవచ్చు లేదా 450 కుటుంబాలు ఉన్న గ్రామంలో సగం మంది పది రూపాయల చొప్పున సేకరించినా అతని అప్పు తీర్చడానికి సులభంగా ఉండేది. కానీ అటువంటి ప్రయత్నం జరగలేదు. 'అంతా అయ్యాక జనం సానుభూతి రాముడి వంక ప్రవహిస్తోంది. దేనికా ప్రవాహం! మురుగునీరు దానికన్నా నయం!' అని రచయిత పేర్కొన్నారు. మనుషుల్లో వస్తు సంస్కృతి ఆధునికత ప్రవేశించక పూర్వం ఒకరికొకరు సహాయపడేవారు. ఒకరి అవసరాలను గుర్తించి ఇతరుల తమ వంతు సహాయం చేసేవారు. కానీ ఆధునికత ప్రవేశించిన తరువాత వస్తువుల పట్ల వ్యామోహం పెరిగింది, మనుషుల పట్ల మమకారం తగ్గిపోయింది. ఒక వ్యక్తి తన జీవితాన్ని కోల్పోతున్నారని తెలిసికూడా ఇతరులు ఏ రకమైన సహాయం చేయడానికి ముందుకు రాలేదు.

రెండవ ప్రయత్నంగా అప్పుల్రాముడు రైతులకు బ్యాంకుల ద్వారా ఇచ్చే రుణాన్ని తీసుకొని గోపన్నకు అప్పుతిరిగి చెల్లించడం. కానీ ఇటువంటి ప్రయత్నం ఏమీ జరగలేదు అందుకు గల కారణం అవగాహన రాహిత్యం.

